# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 13 సంచిక:234 | వరంగల్, 25-02-2026, బుధవారం | పేజీలు: 8 | వెల: 1.00


## పూసల సంఘ భవన నిర్మాణానికి సహకరించాలి

జన్నారం జన్నారంలో పూసల సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం, దాతలు కృషి చేయాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొమురయ్య, మండల అధ్యక్షుడు పుసవేర్ల రాజన్న కోరారు. సోమవారం మండల కేంద్రంలోని రామాలయ కాలనీలో పూసల సంఘం మండల స్థాయి సమావేశం నిర్వహించారు.




# పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

ఢిల్లీ: పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు.

కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. ఈ ప్రాజెక్టుతో గోదావరిలో తమ వాటా తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు పరిష్కారాలను సుప్రీంకోర్టు సూచించింది.

1. సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన

2. కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం.

3. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు.

జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు..

అంతకుముందు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ప్లానింగ్ దశలోనే ఉంది కదా?. ప్లానింగ్ డాక్యుమెంటేషన్ ప్రిపరేషన్‌కి ఏపీ నిధులే వృధా అవుతాయి కదా?. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేసింది. ఈ పిటిషన్ విచారణ అర్హతను పరిశీలిస్తున్నాం. సివిల్ సూట్ ఫైల్ చేస్తేనే సమగ్రంగా విచారణ జరపవచ్చు. ప్రాజెక్టు ఆపాలన్న మీ అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వ కమిటీ పరిశీలించేలా చూడమని ఆదేశాలు ఇస్తాం. అలాగే మధ్యవర్తిత్వం ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకునే ప్రయత్నం చేయండి అని అన్నారు.

ఏకపక్షంగా నిర్మాణం..

అనంతరం, తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింగ్వి వాదనలు వినిపిస్తూ..'వరద జలాల పేరుతో మాకు కేటాయించిన నీటి వాటాను తరలించుకునే ప్రయత్నం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. ప్రాజెక్టుపై వెంటనే సుప్రీంకోర్టు స్టే ఇవ్వాలి. గోదావరిలో తెలంగాణకు 968 టీఎంసీల నీటి వాటా ఉంది. పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్టుతో మా వాటా తగ్గుతుంది. ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను ఏపీ పట్టించుకోవడం లేదు. సీడబ్ల్యూసీ చైర్మన్ నేతృత్వంలో ఇటీవల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి ప్రాజెక్టును ఆపే అధికారం లేదు. సుప్రీంకోర్టు వెంటనే జోక్యం చేసుకొని ఈ ప్రాజెక్టును ఆపాలన్నారు.

రాష్ట్ర ప్రాజెక్ట్ మాత్రమే..

మరోవైపు.. ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. 'పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టులో మేము నిబంధనలు ఉల్లంఘించలేదు. కేవలం మేము ప్లాన్ రెడీ చేసుకుంటున్నాం. సముద్ర జలాలు వృథా అవుతున్నాయి. వాటిని రాయలసీమకి అందించాలనుకుంటున్నాం. ఇది రాష్ట్ర ప్రాజెక్టు మాత్రమే జాతీయ ప్రాజెక్టు కాదు. మా రాష్ట్ర అవసరాలపైన ప్లానింగ్ చేసుకునే అధికారం ఉంది. మేము వీఎఫ్ఆర్, డీపీఆర్‌లను తయారు చేస్తున్నాము అని తెలిపారు.

ఈ క్రమంలో సుప్రీంకోర్టు సూచించిన పరిష్కారాలపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయాన్ని తెలుసుకునేందుకు సమయం ఇవ్వాలని అభిషేక్ సింఘ్వీ కోరారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు.

# నేను సంతోషంగా లేనని మోదీకి తెలుసు.. ప్రశంసిస్తూనే టారిఫ్‌లు పెంచుతానని హెచ్చరించిన ట్రంప్!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీని ఒకవైపు ప్రశంసిస్తూనే మరోవైపు నుంచి చురకలు అంటించారు. మోదీ చాలా మంచి వ్యక్తి అని పొగుడ్తూనే.. తనకు నచ్చినట్లుగా చేయకపోతే సుంకాలు పెంచుతానని హెచ్చరించారు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో విషయంలో చేపట్టబోయే చర్యల గురించి చెబుతున్న వేళ ట్రంప్ భారత్ గురించి కూడా ప్రస్తావించారు.

రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించిందని.. తనను సంతోషపెట్టేందుకే భారత ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. " వాళ్లు నన్ను సంతోషపెట్టాలని భావించారు. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం చాలా ముఖ్యం. రష్యాతో వారు వ్యాపారం కొనసాగిస్తేం.. మనం చాలా వేగంగా టారిఫ్‌లు పెంచుతాం'' అని ట్రంప్ హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఒక ఆడియో క్లిప్‌ను వైట్ హౌస్ ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో వెల్లడించింది.

ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ట్రంప్ మాట్లాడుతూ.. రష్యా ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. వెనెజువెలా ఆర్థిక వ్యవస్థ అయితే మరింత దయనీయంగా ఉందన్నారు. తాను చూసిన వాటిలో అత్యంత చెత్త ఆర్థిక వ్యవస్థ వెనెజువెలాదే అని పేర్కొన్నారు. కాగా, భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే గతంలోనూ రష్యా చమురు కొనుగోళ్లను తగ్గిస్తామని ప్రధాని మోదీ తనతో చెప్పారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.




# ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ సర్కార్‌కు షాక్

ఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. మాజీ మంత్రి హరీష్‌రావు పాత్రను విచారించేందుకు అనుమతించాలన్న అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. బీఆర్ఎస్ హయాంలో హరీష్ రావు ఆదేశాలతో పోలీసు ఉన్నతాధికారి రాధా కిషన్ రావు తన ఫోన్ టాప్ చేశారని రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ గతంలో పంజాగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా.. దానిని కొట్టేయాలని హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. ఆ ఎఫ్ఐఆర్‌ను కొట్టేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ వెంటనే..

హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేయగా.. సుప్రీం పిటిషన్ ఆ పిటిషన్‌ను కొట్టేసింది. అయితే హరీష్‌రావుపై ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయడం సరికాదంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో మరోసారి స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్‌రావు పాత్రపై తమకు ఆధారాలు లభించాయని, ఆయన బెదిరింపులకు పాల్పడ్డారని తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ లాయర్ సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపించారు. అయితే.. సుప్రీం కోర్టు ఇదివరకే ఇచ్చిన తీర్పులో జోక్యానికి జస్టిస్ బీవీ నాగరత్న నిరాకరించారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వ పిటిషన్‌ను ఆమె కొట్టేశారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

నవీన్‌రావును కలవనున్న హరీష్!

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ బృందం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్‌రావును సుదీర్ఘంగా విచారించిన సంగతి తెలిసిందే. సుమారు 9 గంటల పాటు సాగిన విచారణలో గతంలో బీఆర్ఎస్ పార్టీకి సమకూరిన ఎలక్టోరల్ బాండ్ల అంశం, ఆ పార్టీ నేతలతో ఉన్న ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. నవీన్‌రావు వాంగ్మూలం ఆధారంగా కీలక వ్యక్తులను విచారించే అవకాశమున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇవాళ నవీన్‌రావుతో హరీష్‌రావు భేటీ అవుతారని, విచారణ వివరాలను అడిగి తెలుసుకుంటారని తెలుస్తోంది.

# డేరాబాబాకు మరోసారి పెరోల్




ఆధ్యాత్మిక గురువు, డేరా స్వచ్ఛ సౌధా ఛీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు మరోసారి పెరోల్ మంజూరయ్యింది. దీంతో ఆయన 40 రోజుల పాటు సాధారణ జీవితం గడపనున్నారు. ఈ పెరోల్ కాలంలో గుర్మీత్ బాబా సిర్సా హెడ్‌క్వార్టర్స్‌లో ఉండనున్నారని ఆయన తరపు న్యాయవాది తెలిపారు.

గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌కు హర్యాణాలో చాలా మంది ఫాలోవర్స్ ఉన్నారు. అక్కడే కాకుండా పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ప్రాంతాలలో సైతం ఆయనకు భక్తులు ఉన్నారు. డేరాబాబా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవ తదితర వాటి రీత్యా ఆయనపై ప్రజలకు అభిమానం అధికంగా ఉండేది. అయితే 2017లో ఆశ్రమానికి చెందిన ఇద్దరు మహిళలపై డేరాబాబా లైంగికదాడి చేశారని ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ అంశం విచారించిన కోర్టు ఆయనను దోషిగా తేలుస్తూ 20 సంవత్సరాల జైలుశిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆయన అరెస్టు అయ్యారు.

కాగా 2017లో ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్న నాటి నుంచి ఇప్పటి వరకూ ఆయన దాదాపు 15సార్లు పెరోల్‌పై వచ్చారని నివేదికలు తెలుపుతున్నాయి. 2025లో జనవరి, ఫిబ్రవరి, ఏప్రిల్, ఆగస్టు నెలలలో ,2024లో మూడు సార్లు ఫెరోల్‌పై బయిటకి వచ్చినట్లు పేర్కొన్నాయి. ఢిల్లీ, హర్యాణా, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు డేరాబాబా ఫెరోల్‌పై బయిటకు వచ్చారు. 2002లో జరిగిన జర్నలిస్టు హత్య కేసులో సైతం డేరాబాబా నేరారోపణలు ఎదుర్కొంటున్నారు.

## లాలూ ప్రసాద్ యాదవ్ పిటిషన్‌పై సీబీఐకి నోటీసులు

హైదరాబాద్: కుంభకోణంలో ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ పిటిషన్‌పై స్పందన తెలియజేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టు సోమవారం సిబిఐని ఆదేశించింది. అయితే ఈ దశలో విచారణను నిలిపివేయలేమని జస్టిస్ సూర్యకాంత శర్మ వ్యాఖ్యానించారు. కేసులో సిబిఐ వివరణను పరిశీలించకుండా ఆదేశాలు తీసుకోలేమని పేర్కొన్నారు. సిబిఐకి నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను జనవరి 14కి వాయిదా వేసింది. గతేడాది అక్టోబర్ 13న ట్రయల్ కోర్టు లాలూ ప్రసాద్ యాదవ్ ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు తేజస్వీ యాదవ్ సహా మరో 11మందిపై ఐపిసి కింద మోసం, నేరపూరిత కుట్ర మరియు అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద అభియోగాలను మోపింది.

# స్వర్ణదేవాలయం స్థాయిలో తిరుమల...

తిరుమల, ఫిబ్రవరి 25,

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటంతో పాటు, పాలనలో రాజకీయ జోక్యాన్ని పూర్తిగా తొలగించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో తిరుమలకు కూడా ప్రత్యేక చట్టం తీసుకురావాలనే ఆలోచనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పరిశీలిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత, పాలకమండలి నియామకాలపై అనేక వివాదాలు తలెత్తుతున్నందున టీటీడీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. స్వర్ణ దేవాలయాన్ని నిర్వహిస్తున్న శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ తరహాలో టీటీడీకి పూర్తి స్వయం ప్రతిపత్తిని కల్పించే చట్టం తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల ప్రభుత్వాలు మారినా ఆలయ పవిత్రతకు, సంప్రదాయాలకు విఘాతం కలగకుండా ఉంటుంది. పంజాబ్‌లోని సిక్కుల పవిత్ర క్షేత్రమైన స్వర్ణ దేవాలయం నిర్వహణను 1925 నాటి సిక్కు గురుద్వారా చట్టం ద్వారా పర్యవేక్షిస్తారు. ఈ చట్టం ప్రకారం, గురుద్వారాల నిర్వహణ బాధ్యతను రాజకీయ నాయకుల చేతుల్లో కాకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన సిక్కు ప్రతినిధుల చేతుల్లో ఉంచుతారు. ఈ కమిటీకి సంబంధించి ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షణలో జరుగుతాయి. కమిటీ సభ్యులు కేవలం మతపరమైన అంశాలు, సామాజిక సేవ, ఆధ్యాత్మిక అభివృద్ధిపైనే దృష్టి సారిస్తారు. ప్రస్తుత టీటీడీ చట్టం ప్రకారం, పాలకమండలి సభ్యులను ప్రభుత్వం నియమిస్తోంది. దీనివల్ల అధికార పార్టీకి చెందిన నాయకులు, వ్యాపారవేత్తలు బోర్డులో చోటు సంపాదిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కానీ స్వర్ణ దేవాలయ తరహా చట్టం అమలులోకి వస్తే, టీటీడీ బోర్డు సభ్యులు ఎన్నికల ద్వారా లేదా నిర్ణీత అర్హతలు ఉన్న ఆధ్యాత్మిక వేత్తల ద్వారా ఎంపికయ్యే అవకాశం ఉంటుంది. దీనివల్ల రాజకీయ ఒత్తిళ్లకు తావుండదు. పారదర్శకత పెరుగుతుంది. స్వర్ణ దేవాలయ కమిటీ తన నిధులను కేవలం విద్య, వైద్యం, మత ప్రచారానికి మాత్రమే ఉపయోగిస్తుంది. నిధుల వ్యయంపై కఠినమైన ఆడిటింగ్ ఉంటుంది. తిరుమలలో కూడా భక్తులు సమర్పించే కానుకలు ఇతర ప్రభుత్వ అవసరాలకు కాకుండా, కేవలం ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు , సనాతన ధర్మ ప్రచారానికే వాడేలా కఠిన నిబంధనలు ఈ కొత్త చట్టంలో చేర్చే అవకాశం ఉంది. ఇది టీటీడీ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేస్తుంది. స్వర్ణ దేవాలయ చట్టం ఏపీలో అమలు చేయడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ప్రభుత్వం న్యాయ నిపుణులు , ఆధ్యాత్మికవేత్తలతో కూడిన కమిటీని నియమించే ఆలోచనలో ఉంది. వివిధ రాష్ట్రాల్లోని ప్రధాన ఆలయాల నిర్వహణ విధానాలను అధ్యయనం చేసిన తర్వాత, ఏపీ కేబినెట్ దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుంది. దేవాలయం పట్ల అచంచలమైన భక్తి, నిబద్ధత ఉన్నవారే బోర్డులో ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. కేవలం పరిపాలన మార్పులకే పరిమితం కాకుండా, లడ్డూ తయారీలో వాడే ముడి పదార్థాల సేకరణ నుండి దర్శనం వరకు ప్రతి స్థాయిలోనూ ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం ఆచరణలోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాలకు తిరుమల ఒక ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని భావిస్తున్నారు.

భారత శక్తి

## ఏటా 54 వేల కోట్ల రూపాయల దానం

దేశంలో దాతృత్వ కథలు సంపన్నులతో మొదలవుతాయి. ఆ తరువాతే సామాన్యుల వంతు. సంపన్నుల్లో కార్పోరేట్ సంస్థల సామాజిక బాధ్యత బడ్జెట్లు, బిలియనీర్లు ఇచ్చే కోట్ల రూపాయల వంటి ఆకర్షణీయ అంశాలు చాలా ఉన్నాయి.

కానీ భారత్‌లో సామాన్యులు చేసే దానధర్మాలే ఎక్కువని ఓ నివేదిక చెబుతోంది. సంస్థాగత పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థలు దాతృత్వంలో పెద్ద పాత్ర పోషిస్తున్నాయనే సంప్రదాయ వాదనను 'హౌ ఇండియా గివ్స్ 2025 నివేదిక' సవాలు చేస్తోంది. దీన్ని అశోకా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రఫీ రూపొందించింది. దాతృత్వంలో పెట్టుబడిదారులు, కార్పోరేట్ సంస్థల కంటే ఎక్కువగా సాధారణ, మధ్య తరగతి వర్గం పెద్ద పాత్ర పోషిస్తున్నట్లు ఈ నివేదిక చెబుతోంది. భారత్‌లో గృహస్తులు ఏటా నగదుతో పాటు దుస్తులు, ఇతరత్రా వస్తువుల రూపంలో దాదాపు '54వేల కోట్ల రూపాయలు' స్వచ్ఛందంగా ఇస్తున్నారని ఈ నివేదిక అంచనా వేసింది. వారిలో 68 శాతం మంది ఏదో ఒక రూపంలో దానం చేస్తున్నట్లు నివేదిక తెలిపింది. ఇందులో 48 శాతం మంది ఆహారం, దుస్తులు లేదా ఇంట్లో వాడి పడేసిన వస్తువులు, 44 శాతం మంది నగదుగానూ, 30 శాతంమంది లాభాపేక్షలేని, మతపరమైన సంస్థలతో కలిసి అందించే స్వచ్ఛంద సేవ రూపంలో ఉంది. అన్నదానం కోసం ఇచ్చే విరాళాల్లో ఎక్కువ శాతం మతపరమైన ఉచిత అన్నదాన పథకాలకు వెళుతోంది. అలాగే ఈ సంస్థలు ప్రకృతివిపత్తులవేళ అందించే సాయంతోపాటు ఇతర పనులలోనూ స్వచ్ఛందంగా పాల్గొంటున్నాయి."భారత్ ప్రజల్లో దాతృత్వగుణం ఎక్కువ. సంపన్నుల కంటే సాధారణ ప్రజలు విరాళాలు ఇవ్వడంలో, దాన ధర్మాలు చేయడంలో పెద్ద పాత్ర పోషిస్తున్నారని మా పరిశోధనలో తేలింది. దాతృత్వం దేశ ప్రజల్లో సాంస్కృతికంగా, విస్తృతంగా ఇమిడి పోయింది" అని అశోకా యూనివర్సిటీలో సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రఫీ హెడ్ జిన్నీ ఉప్పల్ చెప్పారు. భారతీయుల్లో ఉదారత్వం కేవలం సంపన్నుల్లోనే కాదు, మత విశ్వాసాలను పాటించే సమూహాలు, ప్రత్యక్షంగా అడిగే సాయాలు, ఆదాయంతో సంబంధం లేకుండా సాధారణ ప్రజలు చేసే దానాలతో ఇది ముడి పడి ఉంది. భారత్‌లోని 20 రాష్ట్రాల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 7 వేల మంది అభిప్రాయాలు సేకరించి ఈ నివేదిక రూపొందించారు. ఈ విశ్లేషణ నేషనల్ శాంపిల్ సర్వే మీద ఆధారపడి ఉంది. రోజువారీ దాతల వివరాలను పొందుపరిచేందుకు ప్రభుత్వం భారీ స్థాయిలో గృహ వినియోగానికి సంబంధించి సర్వే నిర్వహిస్తుంది. దీన్ని నేషనల్ శాంపిల్ సర్వే చేపడుతుంది. ఈ సర్వేలో పాల్గొన్నవారు మూడు నెలల కాలంలో తాము ఎంత తరచుగా, ఎంత మొత్తం విరాళంగా ఇచ్చామో చెప్పారు. వార్షిక అంచనాలను రూపొందించేందుకు సర్వేలో సేకరించిన అంశాల ఆధారంగా నివేదికలో అంశాలను నిర్ధరించారు. ఈ సర్వే 'రోజువారీ దానాల'ను పరిశీలించింది. బిచ్చగాళ్లకు సాయం చేయడం, కుటుంబం లేదా స్నేహితులకు వ్యక్తిగతంగా సాయపడటం, సంస్థాగత, మతేతర సంస్థలకు విరాళాలు ఇవ్వడం లాంటివి ఇందులో ఉన్నాయి. అంతే కాకుండా ఇది "విడిగా ఇవ్వడాన్ని" (రిటైల్ గివింగ్) కూడా పరీక్షించింది. రిటైల్ గివర్స్ అంటే సంపన్నులు కాకుండా, సాధారణ వ్యక్తులు లాభాపేక్ష లేని సంస్థలకు ఇచ్చే విరాళాలు. ఈ సర్వే దానానికి సంబంధించి విస్తృత పరిధిలో డేటాను సేకరించింది. అందులో వ్యక్తులకు నేరుగా సాయమందించడం, మత సంస్థలకు విరాళాలు ఇవ్వడం లాంటివి ఉన్నాయి. సామీప్యత, విశ్వాసం అధారంగానే చాలా మంది దానాలు చేస్తున్నట్లు సర్వే గుర్తించింది. విరాళాలు ఇచ్చే వారిలో దాదాపు 40 నుంచి 45 శాతం మంది ప్రజలు మతపరమైన సంస్థలకు ఇస్తున్నారు. ఇందులో ఎక్కువ వాటా పట్టణ ప్రాంతాల్లోని బిచ్చగాళ్లు, నిరాశ్రయులకు వెళుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో మతపరమైన సంస్థలకు ఎక్కువ విరాళాలు అందుతున్నాయి."దానం చేయడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తున్నది ఏంటని మేము అడిగినప్పుడు మతపరమైన విశ్వాసమే తమకు ప్రేరణ అని 90శాతం మందికి పైగా చెప్పారు" అని అశోకా యూనివర్సిటీలో సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రఫీ పరిశోధన అధిపతి క్రిషాను చక్రవర్తి చెప్పారు. వ్యక్తిగతంగా వచ్చి నేరుగా అడగడం, ప్రచారం, ఇళ్ల వద్దకు విరాళాలు సేకరించేవారు, ప్రార్థనా స్థలాలు లేదా బహిరంగ ప్రదేశాలు ఏదైనా కావచ్చు ప్రజలు ఇలాంటి చోటనే విరాళాలు ఇస్తున్నారు. అంతే కానీ డిజిటల్ ప్రచారాలు లేదా విరాళాలు సేకరించే కార్యక్రమాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. చదువుకు దాన గుణానికి పరస్పర సంబంధం ఉందని సర్వేలో తేలింది. రోజువారీ దాన ధర్మాలు చేసే వారిలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు ఎక్కువ మంది ఉన్నారు. అయితే దాన ధర్మాలు చేయడం కేవలం సంపన్నులు, చదువుకున్న వాళ్లకే పరిమితం కాదు. నెలకు రూ. 4వేల నుంచి రూ. 5వేలు సంపాదించే వారిలోనూ సగం మంది దానం చేస్తున్నారు. వారి సంపాదన పెరిగే కొద్దీ దానాలు చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఇందులో లింగపరమైన అంశాలు చిన్నవే అయినా స్పష్టంగా ఉన్నాయి. మగాళ్ల పెత్తనం ఉన్న ఇళ్లలో కాస్త ఎక్కువగా మతపరమైన దానాలు చేస్తుంటే, మహిళల పెత్తనం ఉన్న ఇళ్లలో నిరుపేదలకు దానం చేయడం ఎక్కువగా ఉంది."ఈ సర్వేలో కీలకమైన అంశం ఏంటంటే భారతీయుల్లో రోజువారీ దానాలు చేయడం అనేది అప్పుడప్పుడు కాకుండా క్రమబద్ధంగా ఉంది" అని ఉప్పల్ చెప్పారు."ఇది ఆదాయం, వయసు, లింగం, గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా అన్ని చోట్లా, అందరిలోనూ ఉంది. దైనందిన సామాజిక జీవితంలో కనిపిస్తూనే ఉంటుంది" అన్నారు. మరో ముఖ్య విషయం ఏంటంటే, భారత్‌లో మొత్తం దానధర్మాల్లో రోజూ దానం చేసే వారి వాటా 15శాతం వరకు ఉంటుందని అంచనాలు సూచిస్తున్నాయి. పదిహేను శాతమే అయినప్పటికీ వ్యవస్థీకృత సామాజిక రంగానికి అందుతున్న ప్రైవేట్ డొనేషన్లలో మూడోవంతుగా ఉంది."రోజూ దానం చేసే వాళ్లు ఇచ్చేది కొద్ది మొత్తమే అయినా, సామాజికంగా ప్రభావం చూపడంలో ప్రజల భాగస్వామ్యాన్ని సూచిస్తోంది" అని ఉప్పల్ చెప్పారు. సర్వేలో ప్రజల నుంచి వచ్చిన సమాధానాలను వారి రోజువారీ ఖర్చులతో కలిపి చూసినప్పుడు, ప్రజలు ఖర్చు చేసే తీరుతెన్నులు దానధర్మాలు చేయడానికి ఎలా దోహద పడుతున్నాయో పరిశీలించారు. ఇంటి ఖర్చులు పెరిగే కొద్దీ, విరాళాలు ఇవ్వడం, దానం చేసే మొత్తం కూడా పెరుగుతున్నట్లు సర్వే గుర్తించింది."ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారత్ కూడా ఒకటి. భారత జీడీపీలో ప్రజల వినిమయశక్తి ప్రధాన భాగం. గృహ వినియోగం విస్తరిస్తున్న కొద్దీ, దాన ధర్మాలు, విరాళాలు పెరిగే అవకాశం ఉంది" అని ఉప్పల్ చెప్పారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ప్రజల రోజువారీ దాన ధర్మాలు, విరాళాలు ఎన్జీవోలకు వెన్నెముక లాంటివి. ఈ సర్వేను మత పరమైన వేడుకలు, పండుగలు తక్కువగా ఉండే మార్చ్- ఏప్రిల్ మధ్య నిర్వహించినట్లు ఉప్పల్ తెలిపారు."మతపరమైన సంస్థలకు ఇచ్చే వ్యక్తిగత విరాళాలు ఎక్కువగా ఉండటంతో మతపరమైన సందర్భాలు ఉన్న నెలల్లో ప్రజల్లో ఎక్కువ మంది విరాళాలు ఇస్తారని భావించవచ్చు" అని ఆమె అన్నారు.

# కంటి మీద కునుకు లేకుండా భారతీ సిమెంట్స్

కడప, ఫిబ్రవరి 24

కడప జిల్లా కమలాపురం ప్రాంతంలో విస్తరించిన భారతి సిమెంట్స్ కర్మాగారం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. భూములిచ్చిన రైతులకు కనీస న్యాయం చేయలేదని , స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా శ్రమదోపిడీకి పాల్పడుతోందని ఇక్కడి ప్రజలు దశాబ్దాలుగా పోరాడుతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను గాలికొదిలేసి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కంపెనీ కేవలం లాభార్జనే ధ్యేయంగా సాగుతూ స్థానిక వనరులను కొల్లగొడుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారతి సిమెంట్స్ ఏర్పాటు సమయంలో సుమారు 2,000 ఎకరాలకు పైగా భూమిని రైతుల నుంచి సేకరించినట్లు రికార్డులు చెబుతున్నాయి. అప్పట్లో ఎకరాకు కేవలం కొన్ని వేల రూపాయలు మాత్రమే చెల్లించి అతి తక్కువ ధరకు రైతుల నోళ్లు కొట్టారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ అండదండలతో సాగించిన ఈ భూసేకరణలో బాధితులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదు. అటు రైతులు భూమిని కోల్పోయి ఇటు కంపెనీలో ఉపాధి దొరక్క అగమ్యగోచర స్థితిలో ఉన్నారు. అభివృద్ధి పేరుతో జరిగిన ఈ భూ దోపిడీపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ పెరుగుతోంది. భారతి సిమెంట్స్ సంస్థకు సుమారు 528 హెక్టార్ల సుమారు 1,300 ఎకరాలు మేర సున్నపురాయి గనుల లీజులు కేటాయించారు. అయితే ఈ లీజుల అన్నీ అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమంగా రాయించుకున్నారు. అక్రమ మార్గాల్లో అనుమతులు పొందారని ఎన్నో ఏళ్లుగా న్యాయ పోరాటాలు సాగుతున్నాయి. గత ప్రభుత్వాల హయాంలో అడ్డగోలుగా పొందిన ఈ లీజులను రద్దు చేసేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మైనింగ్ కార్యకలాపాల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది. ఈ కంపెనీలో ఫ్రెంచ్ సంస్థ అయిన వికాట్ 51 శాతం వాటాలను కొనుగోలు చేసి 15 ఏళ్లు గడిచినా వారి ప్రతినిధులు ఎక్కడా కనిపించకపోవడం ఒక పెద్ద మిస్టరీగా మారింది. రికార్డుల్లో వికాట్ మెజారిటీ వాటాదారుగా ఉన్నప్పటికీ నిర్వహణ అంతా జగన్ కుటుంబ సభ్యుల చేతుల్లోనే ఉండటం గమనార్హం. వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టిన విదేశీ సంస్థ నిర్ణయాల్లో ఎందుకు జోక్యం చేసుకోవడం లేదనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ పెట్టుబడుల వెనుక ఉన్న లోగుట్టును విచారణ సంస్థలు లోతుగా పరిశీలించి గుట్టు తేల్చాల్సి ఉన్నా.. ఇంకా విచారణ సాగుతూనే ఉంది. భారతి సిమెంట్స్ ఏటా సుమారు 5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో వందల కోట్ల రూపాయల నికర లాభాలను గడిస్తోంది. కేవలం సిమెంట్ అమ్మకాల ద్వారానే కాకుండా ప్రభుత్వ కాంట్రాక్టుల సరఫరా ద్వారా ఈ సంస్థ భారీగా లబ్ధి పొందింది. ఇంత లాభం వస్తున్నా పర్యావరణ పరిరక్షణ కోసం పైసా ఖర్చు చేయడం లేదనేది స్థానికుల ప్రధాన ఫిర్యాదు. కర్మాగారం నుంచి వెలువడే దుమ్ము, వ్యర్థాల వల్ల పంట పొలాలు దెబ్బతింటున్నాయి. ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. బాధ్యతాయుతమైన కార్పొరేట్ సంస్థగా వ్యవహరించడంలో భారతి సిమెంట్స్ పూర్తిగా విఫలమైందనేది బహిరంగ సత్యం. జగన్ కుటుంబంపై అందుకే కడపలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్స్

విజయవాడ ఫిబ్రవరి 24,

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీలు , మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అయితే బీసీ రిజర్వేషన్ల ఖరారు ఈ ప్రక్రియలో అత్యంత కీలకంగా మారింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఒక స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బీసీల సామాజిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనం చేస్తోంది. నివేదిక సమర్పించడానికి 45 రోజుల సమయం ఉండటంతో మార్చి చివరి వారం వరకు ఈ ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు విద్యార్థులకు వార్షిక పరీక్షలు, బోర్డు పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. సాధారణంగా ఎన్నికల సమయంలో పాఠశాల భవనాలను పోలింగ్ కేంద్రాలుగా ఉపయోగిస్తారు. అలాగే ఉపాధ్యాయులు ఎన్నికల విధుల్లో పాల్గొనవలసి ఉంటుంది. దీనివల్ల విద్యార్థుల విద్యాసంవత్సరం దెబ్బతినకూడదని ప్రభుత్వం భావిస్తోంది. పరీక్షల షెడ్యూల్‌కు ఆటంకం కలగకుండా ఉండేలా ఎన్నికల ప్రక్రియను వేసవి సెలవులకు మళ్లించేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం వార్డుల వారీగా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయనుంది. దీనివల్ల గతంలో ఉన్న రిజర్వేషన్ల గణాంకాల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. బీసీ జనాభా నిష్పత్తికి అనుగుణంగా పదవుల కేటాయింపు జరగాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ గణన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ లెక్కలు తేలిన తర్వాతే రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడానికి మార్గం సుగమం అవుతుంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామకంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రస్తుతం ఎస్ఈసీగా ఉన్న నీలం సహాని పదవీకాలం త్వరలో ముగియనుండటంతో ఆ స్థానంలో ఎవరిని నియమిస్తారనే చర్చ మొదలైంది. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అనుభవజ్ఞుడైన అధికారిని నియమించడం ద్వారా ఎన్నికలను పారదర్శక పద్ధతిలో నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. పరీక్షల ముగింపు మరియు రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే మే నెలలో నోటిఫికేషన్ వెలువడే సూచనలు ఉన్నాయి. మే చివరి వారం లేదా జూన్ మొదటి వారంలో పోలింగ్ నిర్వహించేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. వేసవి సెలవుల సమయంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ యంత్రాంగానికి కూడా సౌకర్యంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. త్వరలోనే ఈ అంశంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ ను టార్గెట్ చేసిన జగన్

కడప, ఫిబ్రవరి 24,

అంతర్జాతీయ వేదికగా జరిగిన ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ చేపట్టిన నిరసనలను జగన్ విమర్శించడం వివాదాస్పదమయింది. ప్రపంచ దేశాల ప్రతినిధుల ముందు భారత్ ప్రతిష్టను మసకబార్చేలా యూత్ కాంగ్రెస్ నేతలు ప్రవర్తించడం అక్షేపణీయమని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. రాజకీయ విభేదాలు ఏవైనా ఉండవచ్చు కానీ, అంతర్జాతీయ వేదికలపై దేశం ఐక్యంగా కనిపించాలని, భారత్‌ను ప్రపంచం ముందు చులకన చేయడం ఆమోదయోగ్యం కాదని వైసీపీ స్పష్టం చేసింది. జగన్ చేసిన ట్వీట్ పై యూత్ కాంగ్రెస్ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా ఘాటు విమర్శలు చేసింది. మీ తండ్రి, మా గర్వించదగ్గ నాయకుడు దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి గారు తన జీవితమంతా మతతత్వ, విభజన , రాజీ పడే శక్తులకు వ్యతిరేకంగా పోరాడారని, ప్రస్తుతం మీరు సిబిఐ, ఈడి కేసులను ఎదుర్కొంటున్న విషయం మాకు తెలుసని, అయితే కనీసం మీ తండ్రి ఆశయాలను, ఆయన వారసత్వాన్ని ఇలా బహిరంగంగా దిగజార్చవద్దని ఈ సందర్భంగా కాంగ్రెస్ పేర్కొంది. ఈ ట్వీట్ పై అంబటి రాంబాబు స్పందించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వారసత్వం గురించి ఇప్పుడు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు, ఆయన మరణం తర్వాత ఆ కుటుంబాన్ని ఎంతగా వేధించారో దేశమంతా చూసిందని అన్నారు. వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్ లో చేర్చి, ఆయన మరణానంతరం గౌరవాన్ని తగ్గించేలా ప్రవర్తించింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. తమ రాజకీయ అవసరాల కోసం చరిత్రను వక్రీకరిస్తూ ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. రాజకీయ సమీకరణాలతో సంబంధం లేకుండా, జాతీయ ప్రయోజనాల విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ స్పష్టమైన వైఖరితో ఉందని అంబటి చెప్పారు. రాష్ట్రపతి ఎన్నికలు, పార్లమెంట్‌లో కీలక బిల్లుల విషయంలో తమ పార్టీ దేశ హితానికే మొగ్గు చూపిందని, సంకుచిత రాజకీయాల కోసం స్టాండ్ మార్చుకోలేదని స్పష్టం చేసింది.

====================

# 15 వేల మందికి పదవులు...

కర్నూలు, ఫిబ్రవరి 24, (



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గట్టి వ్యూహంతోనే ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కనీసం ప్రతిపక్ష హోదా రాలేదు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తేనే ఆ పార్టీకి భవిష్యత్. లేకుంటే ప్రమాదంలో పడినట్టే. అందుకే ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు జగన్మోహన్ రెడ్డి. వారంలో మూడు రోజులపాటు తాడేపల్లి నివాసంలో గడుపుతున్నారు. నాలుగు రోజులపాటు బెంగళూరులోని ఎలాహంక ప్యాలెస్ లో ఉంటున్నారు. అయితే పక్కా రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేయడం పైనే పూర్తిగా దృష్టిపెట్టారు. ముఖ్యంగా బూత్ లెవెల్ నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నది జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక. అయితే గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి నియోజకవర్గంలో 15వేల మందికి పార్టీ అనుబంధ సంఘాల్లో పదవులు ఇస్తుండడం విశేషం. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గాలు విచిత్రంగా ఉన్నాయి. నియోజకవర్గంలో ప్రతి నాయకుడికి.. ప్రతి కార్యకర్తకి ఈ అనుబంధ సంఘాల్లో పదవులు దక్కుతున్నాయి. విచిత్రం ఏంటంటే అసలు తమకు పదవులు వచ్చాయన్న విషయం చాలామందికి తెలియదు. 2012లో పార్టీ ఆవిర్భవించింది. ఒకసారి అధికారంలోకి వచ్చింది. రెండుసార్లు ఓడిపోయింది. అయితే 2024 ఎన్నికల్లో ఓటమితోనే ఆ పార్టీలో మార్పు వచ్చింది. అంతకుముందు పార్టీ కార్యవర్గాలతో పాటు అనుబంధ విభాగాల్లో ఎవరికీ చోటు ఉండేది కాదు. కానీ ఇప్పుడు పార్టీలో కార్యకర్త నుంచి అధినేత వరకు అందరికీ పదవులు పని చేశారు. అలా పదవులు ఇస్తే పార్టీలో కొనసాగడమే కాకుండా పార్టీ కోసం పని చేస్తారు అన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. అయితే జనంలోకి వచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడుతున్నారు. ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. ఈ ఉగాది నాటి నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే బస్సు యాత్ర చేపట్టడం ద్వారా ప్రతి కార్యకర్తను కలవవచ్చు అన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. అయితే ఇప్పటికే పార్టీ కార్యవర్గాలను ప్రకటించారు. కొన్ని నియోజకవర్గాల్లో ఈ సంస్థాగత నిర్మాణాలు పూర్తయ్యాయి. మరి కొన్ని నియోజకవర్గాల్లో ఇంకా పెండింగ్లో ఉన్నాయి. అయితే ఉగాదికి మరో మూడు వారాలకు పైగా గడువు ఉంది. ఇంతలో వీటి నిర్మాణాలు పూర్తి చేయనున్నారు. పార్టీలో ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడికి పార్టీ పదవులు ఇచ్చారు. దీంతో జగన్మోహన్ రెడ్డి పర్యటన మరింత సక్సెస్ అయ్యేలా వారు చూస్తారన్నది ఆలోచన. మరి ఈ ఆలోచన ఎంతవరకు వర్కౌట్ అవుతుంది అనేది చూడాలి.

# ఎవడిగోల వాడిదే

# లడ్డూ అంశంలో సమాధానంలేని ప్రశ్నలెన్నో

తిరుపతి, ఫిబ్రవరి 24, (

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సెగలు పుట్టిస్తోంది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకుంటూ ఒకరిపై ఒకరు విమర్శల యుద్ధం చేసుకుంటున్నాయి. ఈ వివాదంలో అసలు నిజానిజాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ఇరు పార్టీలు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీ నెయ్యి సరఫరా జరిగిందంటూ టీడీపీ ఆధారాలతో సహా బయటపెట్టగా, వైఎస్సార్‌సీపీ దీనిని తీవ్రంగా ఖండిస్తోంది. జంతు కొవ్వు లేదని తమకు క్లీన్ చిట్ లభించిందంటూ సోషల్ మీడియాలో భారీగా ప్రచారం మొదలుపెట్టింది. అయితే, సరఫరా అయిన పదార్థం అసలు నెయ్యే కాదని సిట్ నివేదికలో తేలినప్పుడు క్లీన్ చిట్ అనే మాట ఎక్కడ నుంచి వచ్చిందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇలా రోజుకో కొత్త మలుపుతో ఈ వ్యవహారం రచ్చకెక్కుతోంది.వైఎస్సార్‌సీపీ తనను తాను సమర్థించుకునే క్రమంలో ఇందాపూర్ డెయిరీ ప్రస్తావనతో పాటు హెరిటేజ్ సంస్థను కూడా వివాదంలోకి లాగింది. వాస్తవానికి ఈ కల్తీ నెయ్యి సరఫరాకు, హెరిటేజ్ సంస్థకు ఎటువంటి సంబంధం లేకపోయినా, రాజకీయంగా పైచేయి సాధించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తోంది. దీనివల్ల అసలు చర్చ పక్కదారి పట్టి, సంస్థల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలే ప్రధానంగా మారుతున్నాయప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిటీపై వైఎస్సార్‌సీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గతంలో వైసీపీ తరపున టీటీడీ విషయాల్లో న్యాయపోరాటం చేసిన సుబ్రహ్మణస్వామి ఏకసభ్య కమిటీకి వ్యతిరేకంగా పిటిషన్ వేశారు. కానీ అనుకూల తీర్పు రాలేదు. అటు ప్రభుత్వం మాత్రం తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదని, ఏకసభ్య కమిటీ ద్వారా పూర్తి వివరాలు సేకరిస్తున్నామని చెబుతోంది. ఈ రాజకీయ రణరంగంలో భక్తుల ఆవేదనను అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్షం పూర్తిగా విస్మరించాయనే విమర్శలు వస్తున్నాయి. కోట్ల మంది హిందువుల ఆరాధ్య దైవమైన వేంకటేశ్వర స్వామి ప్రసాదం అపవిత్రం అయిందనే బాధ భక్తుల్లో ఉంది. కానీ, నేతలు మాత్రం తమ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి, ప్రత్యర్థిని బద్నాం చేయడానికి పడుతున్న తాపత్రయం చూసి సామాన్య భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఆరోపణలతో కాలక్షేపం చేయకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటమే అసలైన పరిష్కారం. ఆలయ పవిత్రతను కాపాడటం, నాణ్యమైన ముడి పదార్థాల సేకరణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. రాజకీయ చదరంగంలో భక్తిని పావుగా వాడుకోకుండా, తప్పు చేసిన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని భక్తుల డిమాండ్ గా మారింది.

భస్మాసుర హస్తం అవుతుందా

భస్మాసుర హస్తం గురించి.. ఇట్టే తెలిసిపోతుంది. పురాణ గాథలపై అవగాహన ఉన్నవారు ఈ విషయాన్ని ఇట్టే గ్రహించగలరు. శివుడు తపస్సుతో బ్రహ్మాసురుడు ఒక వరం పొందుతాడు. తాను ఎవరి తలపై చేయి పెడితే వారు భస్మం అయ్యేలా వరం అది. చివరకు శివుడునే సంహరించాలనుకుంటాడు. కానీ మోహిని రూపంలో ఉన్న విష్ణువు అదే భస్మాసురుడిని తన చేయితోనే అంత బంధించి.. లోక కళ్యాణం పరిసమాప్తం చేస్తాడు. అయితే ఇప్పుడు అదే భస్మాసురుడి మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన రాజకీయం రివర్స్ అయ్యింది. చేజేతులా సుప్రీంకోర్టుకు వెళ్లి ఏపీ ప్రభుత్వానికి సహకారం అందించేలా చేసింది. సుప్రీంకోర్టులో తాజాగా ఏపీ ప్రభుత్వ చర్యలకు అనుమతులు వచ్చాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దగ్గర ఉండి ప్రభుత్వానికి అనుకూలంగా ఆదేశాలు వచ్చేలా చేసిందిటీటీడీ లడ్డుకు సంబంధించి నెయ్యి కల్తీ వ్యవహారం గత కొన్ని నెలలుగా ఏపీలో నలుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో విచారణ జరిపితే తమకు ఇబ్బందులు వస్తాయని భావించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. టీటీడీ మాజీ అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. సిబిఐ నేతృత్వంలో విచారణ జరగాలని కోరారు. అయితే దీనిపై అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు ఇచ్చింది. సిబిఐ నేతృత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఏడాదికి పైగా విచారణ చేపట్టిన సిట్.. తమ విచారణ నివేదికను చార్జ్ షీట్ రూపంలో కోర్టుకు సమర్పించింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. అందులో లోపాలను సైతం సరిదిద్దుకోవాలని భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐపీఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిటీని నియమించింది.ఏదైనా ఒక దర్యాప్తు సంస్థ ఒక అంశంపై విచారణ చేపట్టి చార్జ్ షీట్ దాఖలు చేస్తే.. చర్యలకు ఆదేశిస్తే.. అందులో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుమానంగా పరిగణించింది. అందుకే మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామిని రంగంలోకి దించింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏకసభ్య కమిటీని తప్పు పట్టి విమర్శలు చేసి ఉంటే కొంత వరకు వర్క్ అవుట్ అయ్యేది. ప్రజల్లో అనుమానం కలగడానికి అవకాశం కలిగేది. కానీ సుబ్రహ్మణ్యస్వామి ద్వారా ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తీర్పు అనుకూలంగా వస్తే మరింతగా ప్రజల్లోకి వెళ్లాలని చూసింది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ కరెక్ట్ అని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చేలా చేయడంలో వైసిపి విజయవంతం అయింది. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్ని దారులు మూసుకుపోయాయి. ఏక సభ్య కమిటీ ఇచ్చిన నివేదికలు ఫైనల్ కానున్నాయి. అందులో ప్రతికూల అంశాలు వచ్చిన నోరు తెరిచేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశమే లేదు. ఇది ముమ్మాటికి ఆ పార్టీకి భస్మాసుర హస్తమే..

# కర్ణాటక కాంగ్రెస్ లో మరో వివాదం

## 38 మంది ఎమ్మెల్యేలు చాన్స్ ఇవ్వాలంటూ లెటర్

బెంగళూరు, ఫిబ్రవరి 24

కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి రాజకీయాలు వేడెక్కాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పదేపదే ఢిల్లీకి వెళ్లి వస్తున్నారు. ఇదే సమయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ కావడంతో సీఎం మార్పుపై రెండు మూడు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం వెలువడుతుందనే సంకేతాలు వస్తున్నాయి. ఇదే సమయంలో తొలిసారి గెలిచిన 38 మంది ఎమ్మెల్యేలు.. కాంగ్రెస్ పెద్దలకు లేఖ రాయడం మరో కొత్త సమస్య వచ్చి పడింది.కర్ణాటక కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పుపై కొనసాగుతున్న సస్పెన్షన్ ఇంకా వీడలేదు. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య సీఎం కుర్చీ కోసం మరోసారి ఆసక్తికర పోరు నెలకుంది. సీఎం మార్పు తప్పదని కొన్నాళ్లుగా ప్రచారం సాగుతోంది.

ఈ సాగదీత పార్టీకి మంచిది కాదని, 2028 ఎన్నికల్లో గెలవాలంటే తప్పకుండా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని అధిష్ఠానాన్ని కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. కర్ణాటక పంచాయతీ హైకమాండ్‌కు పంటి కింద నలుసులా మారింది. ఈ తరుణంలో మరో కొత్త తలనొప్పి వచ్చి పడింది. క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ కోరుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలతో పాటు సీఎం సిద్ధరామయ్య, డీకేలకు తొలిసారి గెలిచిన 38 మంది ఎమ్మెల్యేలు లేఖ రాశారు.కొత్తగా ఎన్నికైన తమకు క్యాబినెట్‌లో అవకాశం కల్పించాల్సి కోరుతూ ‘యువ నాయకత్వం కోసం ప్రజల నుంచి వచ్చిన స్పష్టమైన తీర్పు’ అని వారు ఆ లేఖలో అభివర్ణించారు. 2023 ఎన్నికల్లో విజయం తర్వాత 34 మందితో ఏర్పడిన మంత్రివర్గంలో తమలో ఎవరికి అవకాశం ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. ‘మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినవారికి కూడా క్యాబినెట్‌లో చోటు కల్పించడం న్యాయమైందే’ అని డిమాండ్ చేశారు. కొత్తవారికి అవకాశాలు ఇవ్వాలని కోరిన వారు.. కనీసం ఐదుగుర్ని క్యాబినెట్‌లోకి తీసుకుంటే అనుభవానికి యువశక్తి,తోడైతే పాలన మరింత మెరుగుపడటానికి సహాయపడుతుందని వాదించారు. తొలిసారిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన తమకు మంత్రులుగా అవకాశం కల్పించడం అవసరమని పేర్కొన్నారు. భారత రాజకీయాల్లో కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలకు క్యాబినెట్‌లోకి తీసుకోవడం అసాధారణమేమీ కాదన్న వారు.. పలు రాష్ట్రాల్లో మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులుగా, సీఎంలుగా కీలక బాధ్యతలు అప్పగించిన సందర్భాలున్నాయని వారు గుర్తుచేశారు. కాంగ్రెస్ సిద్ధాంతం, పారదర్శక పాలన పట్ల తమ నిబద్ధతను నొక్కి చెబుతూ.. యువ ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం కల్పించడం వల్ల పార్టీ సంస్థాగతంగా బలోపేతమవుతుందని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని నిలుపుకోవడంలో సహాయపడుతుందని ఆ ఎమ్మెల్యేలు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికే నాయకత్వం మార్పుపై మల్లగుల్లాలు పడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానికి ఈ లేఖతో కొత్త చిక్కు వచ్చి పడింది.నాయకత్వ మార్పుపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సోషల్ మీడియాలో పెట్టిన ఓ పోస్ట్ సంచలనంగా మారింది. తనను దెబ్బతీయడానికి కొందరు కుట్రలు చేస్తున్నారని, సామాజికంగా వెనుకబడిన వర్గానికి చెందిన తనపై రాజకీయ కుట్రలు సహజమేనని సిద్ధరామయ్య అన్నారు. అయితే, తాను పిరికివాడిని కాదని, అలాగే తన రాజకీయ జీవితం పూలబాట కాదన్నారు. ప్రజా మద్దతుతోనే రాళ్లు, ముళ్లున్న రాజకీయ రహదారిని దాటుతూ వచ్చానని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల తనను కలిసిన మంత్రులు సతీష్ జార్ఖిహోళి, మాజీ మంత్రి రాజణ్ణ, ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం సూచిస్తామని చెప్పారు.

# గ్రేటర్ కోసం భారీ వ్యూహం...

హైదరాబాద్ ఫిబ్రవరి 24

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 1500కు పైగా వార్డులను కైవసం చేసుకుంది. 90 శాతానికి పైగా మున్సిపాలిటీలలో అధికార పార్టీ జెండా ఎగురవేయగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ కేవలం 772 వార్డులకే పరిమితమైంది. పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ పథకాలు, రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు నమ్మకం ఉంచారని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని ఆ పార్టీ నేతలు అంటున్నారు. అందుకే హైదరాబాద్ లో కొత్తగా ఏర్పాటు చేసిన మూడు కార్పొరేషన్లలో గెలవడానికి ప్లాన్ చేసుకుంటున్నారు. దశాబ్ద కాలంగా పట్టణ ఓటర్లపై తిరుగులేని పట్టున్న బీఆర్ఎస్ ఈసారి భారీగా నష్టపోయింది. 90 శాతం మున్సిపల్ కౌన్సిళ్లపై నియంత్రణ కోల్పోవడం ఆ పార్టీకి పెద్ద దెబ్బ. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనుల కంటే, ప్రస్తుత ప్రభుత్వ గ్యారంటీ లకే ప్రజలు ఆకర్షితులయ్యారని స్పష్టమవుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, అల్ప ఆదాయ వర్గాలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదకరంగా మారింది. పార్టీ అంతర్గత విభేదాలు, బలమైన క్షేత్రస్థాయి సమన్వయం లోపించడం కూడా ఈ ఓటమికి కారణాలుగా కనిపిస్తున్నాయి.మున్సిపల్ ఫలితాల ఊపుతో రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు జీహెచ్ఎంసీపై దృష్టి సారించింది. 2026 చివరలో లేదా 2027 ప్రారంభంలో జరగనున్న గ్రేటర్ ఎన్నికల కోసం ప్రభుత్వం భారీ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగానే జీహెచ్ఎంసీ పరిధిని ప్రస్తుతం ఉన్న 650 చదరపు కిలోమీటర్ల నుండి 2000 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తరించే ప్రతిపాదన తెచ్చింది. చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీలను గ్రేటర్ లో విలీనం చేయడం ద్వారా ఓటర్ల సంఖ్యను పెంచి, మేయర్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. జీహెచ్ఎంసీని మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి విభజించారు. గతంలో వైఎస్ఆర్ అనుసరించిన ఫార్ములాను రేవంత్ అమలు చేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాబోయే మూడు కార్పొరేషన్ల ఎన్నికల లోపు నగర రూపురేఖలు మార్చాలని ప్రభుత్వం సంకల్పించింది. మూసి నది పునరుజ్జీవనం, మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూ.2,787 కోట్ల కేటాయింపు, బంజారాహిల్స్ నుండి శిల్పా లేఅవుట్ వరకు కొత్త రహదారి నిర్మాణం వంటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తోంది. ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా విశ్వనగరం క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకోవాలని కాంగ్రెస్ యోచిస్తోంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా నగర ఓటర్ల మనసు గెలవాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది.ప్రస్తుత ఫలితాల నేపథ్యంలో బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, కాంగ్రెస్ దూకుడును అడ్డుకోవడానికి బలమైన నాయకత్వం, స్థానిక అజెండాతో ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ తన పాత కోటను కాపాడుకోవడానికి నగర వాసుల్లో మళ్ళీ నమ్మకం కలిగించాల్సి ఉంది. ఈ త్రిముఖ పోరులో రేవంత్ రెడ్డి సర్కార్ వేస్తున్న ముందడుగులు విపక్షాలకు మున్ముందు గడ్డు కాలం మిగిల్చేలా ఉన్నాయి.

# గులాబీ మౌనం...

హైదరాబాద్, ఫిబ్రవరి 24. (న్యూస్ పల్స్)

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ప్రస్తుతం ఆసక్తికరమైన మలుపు తిరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ మధ్య సాగుతున్న ప్రత్యక్ష పోరాటాలు ప్రజాక్షేత్రంలో హోరెత్తుతుంటే, ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం పాటిస్తోందనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో ప్రధాన పోటీ తమ మధ్యే అన్నట్లుగా కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు వీధి పోరాటాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. కామారెడ్డిలో మొదలైన నిరసన జ్వాలలు క్రమంగా రాష్ట్రమంతటా విస్తరించడం చూస్తుంటే.. ప్రజల్లో ఇతర ప్రత్యామ్నాయం లేదనే భావన కలిగించడం ఈ రెండు పార్టీల ఉమ్మడి ఎత్తుగడగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయి సమస్యలపై ఈ రెండు పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ వార్తల్లో నిలుస్తుండటంతో రాజకీయం అంతా వారి చుట్టూనే తిరుగుతోంది.మరోవైపు బీఆర్ఎస్ అధినాయకత్వం ప్రస్తుతానికి కొంత వెనక్కి తగ్గినట్లు కనిపిస్తున్నా, అది ముందస్తు వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీజేపీ వైపు మళ్లకుండా ఉండేందుకు, అధికార పక్షం వైఫల్యాలను ఎండగట్టే సరైన సమయం కోసం వేచి చూసే ధోరణిని గులాబీ దళం అనుసరిస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మళ్ళీ రేసులోకి రావాలని ప్లాన్ చేస్తోంది.కేవలం మౌనంగా ఉంటే ఇతర పార్టీల దూకుడు పెరిగి తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనిని అధిగమించేందుకు త్వరలోనే పార్టీ అధిష్ఠానం నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభలు, పాదయాత్రలు లేదా ఇతర ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసే అవకాశం ఉంది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్యాడర్‌ను ఉత్తేజితం చేసేలా కార్యాచరణ.

# పరిషత్ ఎన్నికలకు లాంగ్ బ్రేక్...

హైదరాబాద్, ఫిబ్రవరి 24

తెలంగాణలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు ముగిశాయి. 7 మున్సిపల్ కార్పోరేషన్లతో పాటు 116 మున్సిపాలిటీల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఇక పంచాయతీ ఎన్నికలు కూడా డిసెంబర్‌లో ముగిశాయి. ఇక మిగిలింది జిఖుఅ, ఓఖుఅ ఎన్నికల ప్రక్రియే. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ సత్తా చాటింది. 80 శాతానికి పైగా స్థానాలు కైవసం చేసుకుంది. ఇదే ఊపులో మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో రాజకీయ నిరుద్యోగులు సైతం త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఎన్నికల నిర్వహణపై అప్డేట్ వచ్చింది.ఇప్పట్లో ఎన్నికలు జరిగేలా కనిపించటం లేదు.

ఎందుకంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించి బిల్లును రూపొందిచగా.. ప్రస్తుతం అది కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. సోమవారం సెక్రటేరియట్‌లో జరిగిన కేబినెట్ భేటీలోనూ ఈ అంశం చర్చకు వచ్చినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి ఇప్పటికే పంపినందున దానిపై ఎలాంటి నిర్ణయం వస్తుందో వేచిచూద్దామని సీఎం మంత్రులతో అన్నట్లు సమాచారం. అప్పటి వరకు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లకుండా ఉందామని మంత్రులతో సీఎం రేవంత్ అన్నట్లు సమాచారం.

సీఎం నిర్ణయానికి మంత్రులు కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దీంతో ఇప్పట్లో ఎన్నికలు జరిగే సూచనలు కనిపించటం లేదని ప్రభుత్వ వర్గాల ద్వారా వెల్లడైంది.ఇక తెలంగాణ ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి జూన్ 2న జరిగే రాష్ట్రావతరణ దినోత్సవ రోజు వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కేబినెట్ సమావేశంలో చర్చించినట్లు తెలిసింది.

ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేకంగా నివేదిక తయారు చేయటంతో పాటు.. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాలని సీఎం రేవంత్ సీఎస్ రామకృష్ణారావుకు సూచించినట్లు పార్టీవర్గాలు వెల్లడించాయి.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website : www.scr.indianrailways.gov.in

**No.: B/SG. Tender Notice/27-28/ 2025-26, Dated : 23.02.2026** PUB/2009

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున, దిగువ సంతకందారు తేదీ: 18.03.2026న మధ్యాహ్నం 3.30 గంటల వరకు కింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తారు.

క్రమ సంఖ్య: 01 టెండర్ నెం.: & తేదీ: SCR-BZA-SNT-E27-OT-2025-26 dt.23.02.2026 పని పేరు: విజయవాడ డివిజన్‌లోని బహుళ స్టేషన్లలో ఒక సంవత్సరం పాటు COP షెల్టర్‌లు, ప్లాట్‌ఫారమ్ ఉపరితలం, సర్క్యులేటింగ్ ప్రాంతం, మాడ్యులర్ టాయిలెట్‌లు, వెయిటింగ్ హాల్‌లు మరియు ఎస్కలేటర్‌ల ఏర్పాటుకు సంబంధించి టెలికాం పనులను నిర్వహించడం. టెండర్ విలువ (రూ): 7,31,59,218.90 EMD (రూ): 515800 పూర్తి కాలం: 12 నెలలు

క్రమ సంఖ్య: 02 టెండర్ నెం.: & తేదీ: SCR-BZA-SNT-E28-OT-2025-26 dt.23.02.2026 పని పేరు: విజయవాడ డివిజన్: CDO/BZA, MTM, NS, COA & WD/BZA యొక్క C&W డిపోలలో CCTV నిఘా కెమెరాల ఏర్పాటుకు సంబంధించి S&T ఏర్పాట్లు టెండర్ విలువ (రూ): 2,18,97,598.00 EMD (రూ): 259500 పూర్తి కాలం: 12 నెలలు

**ముగింపు తేదీ మరియు సమయం: 15.30, తేదీ 18.03.2026 గంటలు**

1. టెండర్ షరతులు / పనుల పేరు పూర్తిగా, పైన పేర్కొన్న పనుల సారూప్యత, అర్హత ప్రమాణాలు మొదలైన ఇతర వివరాలు www.ireps.gov.in వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి.
2. టెండర్ ముగింపు తేదీ ముందు, సంభావ్య టెండరుదారులు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, ఏదైనా టెండర్‌కు సంబంధించిన ఏవైనా మార్పులు/కొరిజెండాను గమనించాలని సూచించబడింది.
3. టెండర్ నోటీసు డివిజనల్ రైల్వే మేనేజర్ (సిగ్నల్ & టెలికాం), ఎస్.సి. రైల్వే విజయవాడ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది.
4. ఎటువంటి కారణం చూపకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ**

**E-Tender Notice Nos.: C/E.29/ Elec/M/SC/41 & 42/PA/OT/ 2025-26, Dated : 23.02.2026** PUB/2010

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున, క్రింద ఇవ్వబడిన పని కోసం 16.03.2026న మధ్యాహ్నం 3 గంటల వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్రమ సంఖ్య: 01 ఇ-టెండర్ సంఖ్య: etenderNo.C/E.29/Elec/M/SC/41/PA/OT/ 2025-26 etender No.E-M-SC-41-OT-2025-26 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ విద్యుత్ నిర్వహణ విభాగం (i) బీదర్ రైల్వే స్టేషన్‌లోని రోడ్ నంబర్ 1 & రోడ్ నంబర్ 3 కోసం బ్యాలస్ట్ లేని ట్రాక్ మరియు త్వరిత నీటి సరఫరా ఏర్పాట్లు (ii) PRLI వద్ద లూప్ లైన్-1 కోసం బ్యాలస్ట్ లేని ట్రాక్ మరియు త్వరిత నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు (iii) సిర్పూర్ కాగజ్‌నగర్ - సిర్పూర్ కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లోని రోడ్ 5 & 6 మధ్య రోడ్ 5 కోసం బ్యాలస్ట్ లేని ట్రాక్ మరియు త్వరిత నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు (iv) KRMR వద్ద లూప్ లైన్-1 కోసం బ్యాలస్ట్ లేని ట్రాక్ మరియు త్వరిత నీటి సరఫరా వ్యవస్థను ఏర్పాటు - విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ (రూ):8,02,43,401.00 EMD (రూ): 5,51,200.00 CTF (రూ): 0.00, పూర్తి కాలం: 6 నెలలు

క్రమ సంఖ్య: 02 etenderNo.C/E.29/Elec/M/SC/42/PA/OT/2025-26 etender No.E-M-SC-42-OT-2025-26 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ విద్యుత్ నిర్వహణ విభాగం - షెడ్యూల్ A - SC డివిజన్ పై విస్తరించిన ప్లాట్‌ఫారమ్‌లపై లైటింగ్ ఏర్పాట్ల ఏర్పాటు. షెడ్యూల్ B CHZ అభివృద్ధి/స్టేషన్ భవనం, 2వ ప్రవేశ వైపు సర్క్యులేటింగ్ ఏరియాకు మెరుగుదలలు మరియు చర్లపల్లి ఎలక్ట్రికల్ అరేంజ్‌మెంట్స్ వద్ద టెర్మినల్ స్టేషన్ సౌకర్యాలకు బదులుగా PF1 2&3 పై పూర్తి నిడివికి COP కేటాయింపు. టెండర్ విలువ (రూ): 3,85,20,131.40 EMD (రూ): 3,42,600.00 CTF (రూ): 0.00, పూర్తి కాలం: 6 నెలలు

టెండర్ షరతులు/ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్‌లోని www.ireps.gov.in లోని టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి, వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే చూడవచ్చు.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (ఎం), సికింద్రాబాద్**

**E-Tender Notice Nos.: C/E.29/ Elec/M/SC/43/PA/OT/ 2025-26, Dated : 23.02.2026** PUB/2011

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున, క్రింద ఇవ్వబడిన పని కోసం 17.03.2026న మధ్యాహ్నం 3 గంటల వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్రమ సంఖ్య: 01 ఇ-టెండర్ సంఖ్య: etenderNo.C/E.29/Elec/M/SC/43/PA/OT/ 2025-26 etender No.E-M-SC-43-OT-2025-26 పని పేరు: సికింద్రాబాద్ డివిజన్ విద్యుత్ నిర్వహణ విభాగం: సీనియర్ Sr.DEN/West/ SC/వెస్ట్/SC అధికార పరిధిలోని BTNR, CDNR, HTCY, BRBD, GDQ, SEM, NAW మరియు CT స్టేషన్లలో స్టేజింగ్‌తో పాటు ఉన్న పాత నీటి ట్యాంకుల భర్తీ. విద్యుత్ ఏర్పాట్లు. టెండర్ విలువ (రూ): 46,26,285.00 EMD (రూ): 92,500.00 CTF (రూ): 0.00 పూర్తి కాలం: 6 నెలలు

టెండర్ షరతులు/ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్‌లోని www.ireps.gov.in లోని టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి, వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే చూడవచ్చు.

**సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఎం), సికింద్రాబాద్**

**TENDER NOTICE NO.LGD/ L/21/2025-26-OT, DATED : 24.02.2026** PUB/2012

భారత రాష్ట్రపతి తరపున మరియు ఆయన తరపున వ్యవహరించే డిప్యూటీ Dy.CEE/ LGDS/ఎల్‌జిడిఎస్ టెండర్ నెం LGD/L/21/ 2025-26/OT-E-టెండర్-ముగింపు తేదీ 21.03.2026 న 15:00 గంటలకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తారు. బిడ్డర్లు తమ అసలు/సవరించిన బిడ్‌లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అటువంటి మాన్యువల్ ఆఫర్‌లు స్వీకరించబడిన ఏవైనా విస్మరించ బడతాయి. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా ఇర్నెస్ట్ మనీ (బిడ్ సెక్యూరిటీ) కోసం చెల్లింపులు చేయడానికి కాంట్రాక్టర్లకు అనుమతి ఉంది, ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా నగదు రూపంలో లేదా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారెంటీ బాండ్‌గా లేదా టెండర్ డాక్యుమెంట్లలో పేర్కొన్న విధంగా డిపాజిట్ చేయాలి. బ్యాంక్ గ్యారెంటీ బాండ్ అనుబంధం-ఎగా ప్రకారం ఉంటుంది మరియు బిడ్ చెల్లుబాటు వ్యవధి తర్వాత 60 రోజుల పాటు చెల్లుబాటు అవుతుంది. బిడిల సమర్పణ గడువు ముగిసిన 5 పని దినాలలోపు టెండర్ డాక్యుమెంట్‌లో సూచించిన విధంగా నామినేట్ చేయబడిన అధికారికి అసలు బ్యాంక్ గ్యారెంటీని వ్యక్తిగతంగా అందజేయాలి. ఇ-టెండరింగ్ పోర్టల్ (IREPS)లో బిడ్‌తో పాటు B.G. యొక్క స్కాన్ చేసిన కాపీని సమర్పించకపోవడం మరియు/లేదా పేర్కొన్న వ్యవధిలోపు అసలు B.G. ను సమర్పించకపోవడం బిడ్‌ను పూర్తిగా తిరస్కరించడానికి దారితీస్తుంది.

టెండర్ నెం.: 01, 21/2025-26/OT పని వివరణ: మెట్టుగూడలోని S&T వర్క్‌షాప్‌లో పాతబడిన విద్యుత్ ఆస్తుల భర్తీ & రీవైరింగ్ పనులు ప్రకటించబడిన విలువ (రూ): 2,68,62,032/- (రూపాయలు రెండు కోట్ల అరవై ఎనిమిది లక్షల అరవై రెండు వేల ముప్పై రెండు మాత్రమే). బిడ్ సెక్యూరిటీ (రూ): 2,84,300/- పూర్తయిన వ్యవధి: అంగీకార పత్రం జారీ చేసిన తేదీ నుండి పన్నెండు నెలలు ముగింపు తేదీ: 21.03.2026 మధ్యాహ్నం 3 గంటలకు

1. వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
2. టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కార్యాలయం, క్యారేజ్ వర్క్‌షాప్, లాల్లగూడ, సికింద్రాబాద్-500017.

మరిన్ని టెండర్ షరతులు/వివరాల కోసం (టెండర్ పత్రాలలో అందుబాటులో ఉంది) మరియు టెండర్ పత్రాలు, దిద్దుబాటు పత్రాల డౌన్‌లోడ్ కోసం, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in/ ని సందర్శించండి.

**డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, CWS, లాలాగూడ, సికింద్రాబాద్**

**TENDER NO.41_2025-26_ SR.DEE_TRD_HYB, DATED : 21.02.2026** PUB/2013

భారత రాష్ట్రపతి తరపున Sr.DEE/TRD/HYB DEE/TRD/HYB టెండర్ నంబర్ 41_2025-26_Sr.DEE_TRD_HYB, తేదీ: 21.02.2026, ముగింపు తేదీ: 18.03.2026, మధ్యాహ్నం 3:00 గంటలకు ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. బిడ్డర్లు తమ అసలు/సవరించిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించ గలరు. ఈ టెండర్‌కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్‌లు అనుమతించబడవు మరియు అలాంటి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడిన ఏవైనా విస్మరించబడతాయి.

క్రమ సంఖ్య: 01, పని వివరణ: SW(i):హైదరాబాద్ డివిజన్ - JKMBDHN విభాగంలో LC 18 JB స్థానంలో 2 లేన్ ROB నిర్మాణం మరియు SW(ii): హైదరాబాద్ డివిజన్ - సనత్‌నగర్ ఎలక్ట్రికల్ TRD అరేంజ్‌మెంట్స్‌లో LC నం. 254 స్థానంలో LHS నిర్మాణం ప్రతిపాదించ బడింది. టెండర్ ప్రకటించిన ధర (రూ): 43,61,727.55/- EMD (రూ): 87,200.00/- పూర్తి వ్యవధి: 6 నెలలు ముగింపు తేదీ: 18.03.2026

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగలిగే నోటీసు బోర్డు స్థానం: Sr.DEE/TrD/HYB/DEE/TRD/ HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్ - 500025.

**సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్**

A 2550

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి,
**https://www.ireps.gov.in**
లేదా
**www.scr.indianrailways.gov.in**
వెబ్‌సైట్‌ను సందర్శించండి

# అన్నాడీఎంకే ను లైట్ తీసుకున్నారా...

చెన్నై, ఫిబ్రవరి 24,

తమిళనాడు రాజకీయాల్లో దళపతి విజయ్ తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. వేలూరులో ప్రచార సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుతం జరుగుతుందని, టీవీకే క్లీన్ స్వీప్ చేస్తుందని విజయ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధానంగా పోటీ కేవలం తమ పార్టీకి, అధికార డీఎంకేకు మధ్యే ఉంటుందని ప్రకటించడం ద్వారా, అన్నాడీఎంకే ఉనికిని ఆయన పూర్తిగా తోసిపుచ్చారు. క్షేత్రస్థాయిలో డీఎంకేకు ప్రత్యామ్నాయం తామేనని ప్రజలకు సంకేతాలు పంపడమే ఆయన ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. తమిళనాడు అంటే విజయ్.. విజయ్ అంటేనే తమిళనాడు అంటూ గతాన్ని గుర్తు చేస్తూ చేసిన వ్యాఖ్యలు కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపాయి. డీఎంకే పాలనపై విజయ్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్నది స్టాండప్ కామెడీ ప్రభుత్వమని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన ప్రభుత్వం సూపర్ స్టార్ మోడల్ అని చెప్పుకుంటున్నారని, కానీ అది నిజానికి సూపర్ స్టాండప్ కమెడియన్ మోడల్ అని ఎద్దేవా చేశారు. స్టాలిన్ ప్రకటిస్తున్న పథకాలు, చేస్తున్న వాగ్దానాలు కేవలం ప్రజలను మభ్యపెట్టడానికేనని ఆరోపించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా కేవలం తన పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవడానికేనని, అవి స్టాలిన్ ఆపరేటింగ్ ప్రొసీజర్' లా మారిపోయాయని విమర్శించారు. గత ఏడాది కరూర్ ర్యాలీలో జరిగిన విషాదకర తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ విజయ్ భావోద్వేగానికి లోనయ్యారు. రాజకీయ శత్రువులు ఎవరూ లేరని చెప్పే స్టాలిన్, మరి ఆ ఘటనకు తనను ఎందుకు బాధ్యుడిని చేశారని నిలదీశారు. ప్రభుత్వం కావాలనే తక్కువ స్థలం ఉన్న ప్రాంతాల్లో సభలకు అనుమతి ఇచ్చి, భద్రతా వైఫల్యాలకు కారణమైందని ఆరోపించారు. 2026 ఎన్నికలు దుష్ట శక్తి, స్వచ్ఛమైన శక్తి మధ్య జరిగే పోరాటమని ఆయన అభివర్ణించారు. తమిళనాడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, అది తనతోనే సాధ్యమని విజయ్ బలంగా నమ్ముతున్నారు. స్టాలిన్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే, మరోవైపు ప్రతిపక్ష కూటమి రేసులో లేదని చెప్పడం ద్వారా ఓటర్లను తనవైపు తిప్పుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాబోయే ఎన్నికలను 'విజయ్ వర్సెస్ స్టాలిన్' మధ్య జరిగే పోరుగా అభివర్ణిస్తున్నారు. అన్నాడీఎంకే పట్టు కోల్పోయిన స్థానాల్లో టీవీకే తన బలాన్ని పెంచుకుంటే, అది రాష్ట్ర రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# వివాదానికి తెరలేపిన మంత్రి వాసంశెట్టి

హైదరాబాద్, ఫిబ్రవరి 24.

రాష్ట్ర విభజన జరిగి దాదాపు పుష్కర కాలం సమీపిస్తోంది. ఎవరి పాలన వారు చేసుకుంటున్నారు. అయితే ప్రత్యేక భావోద్వేగ కోరికలతో ఏర్పడింది తెలంగాణ(. అయితే మూడు ఎన్నికలు జరగగా.. రెండు ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్ అస్త్రం పనిచేసింది. తెలంగాణ తెచ్చిన పార్టీగా టిఆర్ఎస్ను అందలం ఎక్కించారు తెలంగాణ ప్రజలు. 2023లో మాత్రం తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి అధికారం ఇచ్చారు. ఇలా చూసుకున్న తెలంగాణలో సెంటిమెంట్ అస్త్రం ఉండనే ఉ ంటదన్నమాట. అందుకే అక్కడ అన్ని రాజకీయ పార్టీలు ఎంత మాత్రం సెంటిమెంట్ లభిస్తే పొలిటికల్ గా చొచ్చుకుపోయేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొన్నటికి మొన్న కోనసీమ పర్యటనలో భాగంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిష్టి అనే మాట వ్యాఖ్యానించేసరికి.. రాజకీయ పార్టీలన్నీ ఏకమైపోయాయి. ఆ ఒక్క మాటను పట్టుకొని రాజకీయ విమర్శలు చేశాయి. అయితే ఇప్పుడు మరో ఏపీ మంత్రి వాసంశెట్టి సుభాష్ తమ కులానికి రిజర్వేషన్ల విషయంలో కెసిఆర్ అనుసరించిన వైఖరి పై మండిపడ్డారు. ఈ క్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు మరోసారి తెలంగాణలో సెంటిమెంట్ కు కారణం కానున్నాయి.రాష్ట్రంలో శెట్టిబలిజలు ఉన్నారు. బీసీలు గానే గుర్తిస్తుండేవారు ఆ వర్గాన్ని. అయితే రాష్ట్ర విభజన తర్వాత.. తెలంగాణలో శెట్టిబలిజలను బీసీలనుంచి ఓసీలుగా మార్చారు. అయితే ఒకసారి బీసీలుగా గుర్తించిన తర్వాత ఓసీలుగా మార్చడం అరుదు. అప్పట్లో శెట్టిబలిజల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. కానీ కెసిఆర్ ప్రభుత్వం దానిని పట్టించుకోలేదు. శెట్టిబలిజలను ఓసీలుగా నే భావించింది. ఆ జాబితాలో చేర్చేసరికి రిజర్వేషన్ల ఫలాలు శెట్టిబలిజలకు లేకుండా పోయాయి. రాజకీయంగా కూడా మనుగడ సాధించేందుకు ఇబ్బందికరంగా మారింది.అయితే తాజాగా ఇదే విషయంపై మాట్లాడారు మంత్రి వాసంశెట్టి సుభాష్. శెట్టిబలిజల సామాజిక వర్గ కార్యక్రమానికి గాను ఆయన హాజరయ్యారు. ఆ సామాజిక వర్గ ప్రతినిధిగా మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు.. ఏపీలో భారతీయ రాష్ట్ర సమితిగా పిలవబడే గులాబీ పార్టీ విస్తరణకు శరవేగంగా అడుగులు పడిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఆ పార్టీ కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. ప్రధానంగా కాపు, బలిజలను టార్గెట్ చేసుకొని ఇక్కడ పార్టీ విస్తరించాలని చూశారు. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ రాష్ట్ర సమితి ఓటమితో ఆ ప్రయత్నాలు అక్కడితో ఆగిపోయాయి. అయితే దానిని ఉదహరిస్తూ కేసీఆర్ పార్టీ ఏపీలోకి రావాలని చూస్తే తన్ని తరిమేస్తామంటూ మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. అయితే తన సామాజిక వర్గం విషయంలో అలా జరిగిందని ఆయన మాట్లాడి ఉండవచ్చు కానీ.. తెలంగాణలో మరోసారి సెంటిమెంట్ ఆస్త్రాన్ని అందించినట్లు అయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే పవన్ కేవలం దిష్టి అన్న వ్యాఖ్య చేసినందుకే రచ్చ రచ్చ చేశారు. కచ్చితంగా ఇప్పుడు ఏపీ మంత్రి వ్యాఖ్యలను వారు రాజకీయంగా వాడుకుంటారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

కసీఆర్ ని తన్ని తరిమేస్తాడు అంట.. ఏపీ మంత్రి.. అవసరమా ఇలాంటి మాటలు?

ఏపీ?తెలంగాణ మధ్య సున్నిత పరిస్థితులు కొనసాగుతున్న వేళ, నేతల వ్యాఖ్యలు బాధ్యతాయుతంగా ఉండాలన్న ప్రజల ఆశలకు విరుద్ధంగా తాజా రాజకీయ పదజాలం మారుతోంది.

# చట్ట సభల సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

## జనసేన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి నాదెండ్ల సూచన

అమరావతి

క్షేత్ర స్థాయి ప్రజా సమస్యలను మరింత బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేలా జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పనిచేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. శాసనసభ, మండలిలో జరుగుతున్న తీరు, పార్టీ ప్రజాప్రతినిధులు అడుగుతున్న ప్రశ్నలు, పాల్గొంటున్న చర్చలు, చట్టసభల్లో అనుసరించబోయే వ్యూహం గురించి సోమవారం అసెంబ్లీలోని జనసేన పార్టీ శాసనసభా పక్ష కార్యాలయంలో మనోహర్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రసార మాధ్యమాల్లో మాట్లాడే సమయంలో పూర్తి పరిజ్ఞానంతో మాట్లాడాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ తెలియజేస్తూనే? వైసీపీ కులాల మధ్య పెడుతున్న చిచ్చుల కుట్రలను ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. విలువైన చట్టసభల సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ముందస్తు ప్రణాళికతో సభకు రావాలని చెప్పారు. ప్రజా సమస్యలను, ప్రాధాన్యత క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు.

ఈ నెల 26వ తేదీ నుంచి పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాల నిర్వహణకు తగినంత సమయం కేటాయించాలని, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకి సమాయత్తం కావాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.

# కలకలజం రేపుతున్న 1000 కోట్ల లెక్కలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24,

జకీయ నాయకులు అన్నాక విమర్శలు చేయడం సహజం. కొన్ని సంచలన ఆరోపణలు చేయడం కూడా సహజం. కానీ, తెర వెనుక జరిగే విషయాలను బయట పెడితే మాత్రం.. రాజకీయ నాయకుల అసలు రంగు బయటపడుతుంది. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన అసలు రూపాన్ని బయటపెట్టాయి.తెలంగాణ రాష్ట్రంలో ఈ యాసంగి సీజన్ దాదాపు సగం దశకు వచ్చినప్పటికీ ఇంతవరకు రైతు భరోసా ఇవ్వలేదు. సన్న వడ్లకు బోనస్ మొన్న అంటే మొన్న వేశారు. రైతులు రైతు భరోసా డబ్బుల కోసం కళ్ళు కాయలు కాసే విధంగా ఎదురుచూస్తున్నారు. ఇలాంటి క్రమంలో రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం నుంచి 1000 కోట్లను కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు పంపిద్దామని చెప్పడం రాజకీయంగా దుమారాన్ని రేపుతోంది. ఇప్పటికే గులాబీ పార్టీ నేతలు అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీకి ఏటీఎం గా మార్చారని ఆరోపిస్తున్నారు.పదేపదే రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఇటీవల కాంగ్రెస్ హై కమాండ్ వద్దకు తెలంగాణ నాయకులు వెళ్లారు. ఆ సమయంలో 1000 కోట్ల గురించి ప్రస్తావన వచ్చిందని.. కేరళ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో ఖర్చుల కోసం తెలంగాణ నుంచి డబ్బులు పంపించాలని కాంగ్రెస్ పెద్దలు సూచించారని.. కేరళ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రి అభ్యర్థిగా కేసీ వేణుగోపాల్ ను నియమించామని.. తెలంగాణ రాష్ట్ర నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం చెప్పినట్టు గులాబీ పార్టీ తన మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేసింది.వాస్తవానికి దీనికి సరైన కౌంటర్ కాంగ్రెస్ పార్టీ నుంచి రాలేదు. దీంతో అందరూ అదే నిజమనే భావనతో ఉన్నారు. అయితే కొంతమంది మాత్రం ఇది రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టడానికి గులాబీ పార్టీ చేస్తున్న ప్రయత్నం అని అనుకున్నారు. రేవంత్ రెడ్డి మాటలతో ఆ వెయ్యి కోట్ల వ్యవహారం అబద్ధం కాదని.. కావాలని చేస్తున్న ప్రచారం అంతకంటే కాదని.. అది నిజమని తేలిపోయింది. " గాంధీ కుటుంబానికి ఆర్థిక అవసరాలు ఉన్నాయని.. అందరం కలిసి తెలంగాణ నుంచి 1000కోట్ల రూపాయలు సమకూర్చి ఇవ్వగలిగే శక్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఉందని" రేవంత్ రెడ్డి అనడం సంచలనాన్ని కలిగిస్తోంది.సాధారణంగా చూస్తే రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల్లో పెద్దగా తప్పు కనిపించడం లేదు. రేవంత్ రెడ్డి ఇస్తామని చెప్పిన డబ్బులు ప్రభుత్వం నుంచి కాదు.. కేవలం కార్యకర్తలం అందరం కలిసి డబ్బులు ఇస్తామని అన్నారు. విరాళాల రూపంలో కార్యకర్తలు ఇవ్వగలరు అనేది రేవంత్ రెడ్డి ఉద్దేశం. కానీ ఈ మాట ఎందుకు దుమారమైందంటే.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు. గతంలో ఎన్నడు కూడా ఈ తరహాలో రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి.. ప్రభుత్వ సొమ్ము 1000 కోట్లను కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి ఇస్తున్నారని గులాబీ పార్టీ ప్రచారం చేస్తోంది. ఎప్పటి మాదిరిగానే దీనికి కౌంటర్ ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు "నన్ను కోసినా డబ్బులు లేవు" అని చెబుతూ, అదే సమయంలో తెలంగాణ నుండి ఏఐసీసీకి ?1000 కోట్లు పంపగలమని గర్వంగా ప్రకటించడం విరుద్ధంగా కనిపిస్తోంది.

# ఎం బి యు ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

తిరుపతి ఫిబ్రవరి 24,

మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. చంద్రగిరి మండలం, రంగంపేటలో ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్లో ఘటన జరిగింది. మృతురాలు పుంగనూరు నియోజకవర్గం లోని మంగళం కు చెందిన విద్యార్థి భువన. మోహన్ బాబు యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఫైనల్ ఇయర్ బీటెక్ చదువుతోంది. విషయం తెలుసుకున్న చంద్రగిరి పోలీసులు మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ అన్నారు.

# ఆ విభాగాలు నిద్రపోతున్నాయా...

## తప్పు ఒకరిది... శిక్ష మరొకరికా

హైదరాబాద్, ఫిబ్రవరి 24. (

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పేరుతో హైదర్ షా కోట్‌లోని మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌కు మార్కింగ్ ఇవ్వడం వివాదానికి దారితీసింది. దశాబ్ద కాలంగా ప్రశాంతంగా నివసిస్తున్న వందలాది కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డున పడే పరిస్థితి రావడంతో నివాసితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అపార్టుమెంట్ నదీగర్భంలో ఉందని మార్కింగ్ ఇచ్చారు. కానీ ఈ అపార్టుమెంట్ కు ఊఓఆం, ఉఊఓఅ నుండి అన్ని అనుమతులు వచ్చాయి. బ్యాంకు లోన్లు కూడా వచ్చాయి. ఇప్పుడు ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులో భాగంగా మూసీలో ఉందని చెబుతున్నారు. ఈ అపార్ట్‌మెంట్ నది గర్భంలోనే ఉంటే, అసలు రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? ప్రభుత్వ యంత్రాంగం అనుమతులు ఎలా మంజూరు చేసింది? సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇళ్ల కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వ పత్రాలనే నమ్ముతారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆ భూమిని రిజిస్టర్ చేసి, మున్సిపల్ శాఖ ప్లాన్ అప్రూవల్ ఇచ్చినప్పుడు అది చట్టబద్ధమైనదే అని ఎవరైనా భావిస్తారు. ఇప్పుడు ఏళ్ల తర్వాత అది ఆక్రమణ అని తేల్చడం అంటే, అప్పట్లో తప్పుడు అనుమతులు ఇచ్చిన అధికారుల వైఫల్యాన్ని సామాన్యుల మీద రుద్దడమేనని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.బాధితులను పరామర్శించిన రాజకీయ నేతలు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోకుండా, అమాయక కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టడం సరికాదని వారు డిమాండ్ చేస్తున్నారు. ఒక పక్క పన్నులు వసూలు చేస్తూ, మరోపక్క ఆ ఇళ్లకు మార్కింగ్ ఇచ్చి కూల్చివేస్తామనడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనమని నివాసితులు ధ్వజమెత్తుతున్నారు. ఇది కేవలం ఒక అపార్ట్‌మెంట్ సమస్య కాదని, ప్రభుత్వ అనుమతులను నమ్మి ఇళ్లు కొనుక్కున్న ప్రతి ఒక్కరి భద్రతకు సంబంధించిన ప్రశ్న అని వారు వాదిస్తున్నారు. అయితే ప్రభుత్వం పరిహారం ఇస్తామని చెబుతోంది.ఈ అపార్టుమెంట్ బిల్డర్.. మొదటి నుంచి తెలివిగా వ్యవహరించారు. ఈ అపార్టుమెంట్ కాంప్లెక్స్ లో చాలా మంది జర్నలిస్టులకు ఫ్లాట్లు అమ్మారు. ఇందులో ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె.శ్రీనివాస్ తో పాటు చాలా మంది జర్నలిస్టులు ఫ్లాట్లు కొనుక్కున్నారు.

# శివారు ప్రాంతాల్లో రియల్ ఢమాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 24.

గత కొన్నేళ్లుగా ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన హైదరాబాద్ శివార్ల రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతం ఊహించని మందగమనాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా నగరం నుండి 50 నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, మెదక్ , వికారాబాద్ జిల్లాల పరిధిలోని వ్యవసాయ భూముల అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. గతంలో ఎకరాకు కోట్లు పలికిన ప్రాంతాల్లో కూడా ఇప్పుడు కొనుగోలుదారులు కరువవ్వడం, రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గడం జిల్లా స్థాయి విశ్లేషణల్లో స్పష్టంగా కనిపిస్తోందిపెట్టుబడిదారులు ప్రస్తుతం వేచి చూసే ధోరణి ని అవలంబించడం ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మారుతున్న భూవినియోగ విధానాలు, , మూసీ రివర్ ఫ్రంట్ వంటి భారీ ప్రాజెక్టుల పునర్నిర్మాణ నిర్ణయాల కారణంగా .. ఏ భూమి ఏ జోన్‌లోకి వస్తుందో అన్న ఆందోళన ఇన్వెస్టర్లలో నెలకొంది. దీనికి తోడు పెరిగిన మార్కెట్ విలువల వల్ల రిజిస్ట్రేషన్ ఖర్చులు భారం కావడంతో, సామాన్య , మధ్యతరగతి పెట్టుబడిదారులు వెనకడుగు వేస్తున్నారు.గతంలో వెంచర్ల పేరుతో వ్యవసాయ భూములను భారీ ధరలకు విక్రయించిన రియల్టర్లు ఇప్పుడు గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నారు. నగరం చుట్టూ ప్రతిపాదించిన రీజినల్ రింగ్ రోడ్ , ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల అలైన్‌మెంట్ విషయంలో ఇంకా స్పష్టత రాకపోవడంతో, భారీ పెట్టుబడులు పెట్టిన వారు ఆందోళన చెందుతున్నారు. కేవలం అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారు మాత్రమే తక్కువ ధరకైనా భూములు అమ్ముకోవడానికి సిద్ధపడుతుండగా, కొత్తగా కొనేవారు మాత్రం భద్రత లేనిదే ముందుకు రావడం లేదుఈ స్తబ్దత మరికొన్ని నెలల పాటు కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం భూసేకరణ , జోనింగ్ నిబంధనలపై పూర్తిస్థాయి స్పష్టత ఇస్తే తప్ప, శివారు ప్రాంతాల్లో మళ్లీ రియల్

# దాదాపు 4.35 కోట్ల మంది ప్రజలకు ప్రతి నెల నిత్యావసరాలు

## మంత్రి నాదెండ్ల

అమరావతి, ఫిబ్రవరి 24,

రాష్ట్రంలో ఆహార భద్రత, రైతు సంక్షేమం, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అలాగే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రం నుంచి సహకారం లభిస్తోందని పేర్కొన్నారు.

మంగళవారం శాసనసభలో మాట్లాడుతూ రాష్ట్రంలో 29,796 ఫేర్ ప్రైస్ షాపుల ద్వారా సుమారు 1.48 కోట్ల రేషన్ కార్డుదారులకు సేవలు అందుతున్నాయి. దాదాపు 4.35 కోట్ల మంది ప్రజలకు ప్రతి నెల పౌర సరఫరా శాఖ ద్వారా నిత్యావసరాలు అందుతున్నాయని అన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టి క్యూఆర్ కోడ్ ద్వారా సరఫరా వివరాల ట్రాకింగ్ సౌకర్యం కల్పించారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటింటికీ రేషన్ డోర్ డెలివరీ సదుపాయం అమలు. రేషన్ షాపుల ద్వారా బియ్యం, పంచదార, మిల్లెట్లు, గోధుమ పిండి తక్కువ ధరలకు అందజేత. పౌష్టికాహారానికి ప్రోత్సాహంగా రాగి, జొన్నల పంపిణీ ప్రారంభం. ఫోర్టిఫైడ్ గోధుమపిండి మార్కెట్ ధర ?70 ఉ ండగా ?20కే అందుబాటులో, దీపం-2" పథకం ద్వారా ఇప్పటివరకు 3.7 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ. ప్రతి ఏడాది అర్హ మహిళలకు 3 సిలిండర్లు సబ్సిడీతో అందజేత. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద ఫైన్ రైస్ సరఫరా. రైతుల నుంచి భారీ స్థాయిలో ధాన్యం సేకరణ; 24 గంటల్లో చెల్లింపులు అమలు. ధరల స్థిరీకరణకు ప్రైస్ మానిటరింగ్ వ్యవస్థ ఏర్పాటు, వినియోగదారుల హక్కులపై అవగాహన కోసం పాఠశాలల్లో కన్స్యూమర్ క్లబ్బులు ఏర్పాటు. రేషన్ కార్డుల కోసం వాట్సాప్ ద్వారా దరఖాస్తు, వేగవంతమైన సేవలు అందుబాటులో. ప్రభుత్వం పారదర్శకతతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.

# హైదరాబాద్‌లో భక్తి వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం

హైదరాబాద్ ఫిబ్రవరి 24. (

జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం దివ్యమంగళ హారతుల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు పుష్పాలతో, పతాకాలతో అలంకరించిన మహారథాన్ని అధిరోహించి భక్తకోటికి కృపాకటాక్ష దర్శనం ప్రసాదించారు."గోవిందా? గోవిందా?" నినాదాలతో మారుమోగిన ఆలయ పరిసరాల్లో భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, మంగళవాయిద్యాలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి.శ్రీవారి రథదర్శనం జన్మజన్మాంతర పాపాలను హరించి భక్తులకు మోక్షసౌభాగ్యం ప్రసాదిస్తుందని, రథస్థుడైన మాధవుడి దర్శనం పునర్జన్మ బంధనాలను నివారిస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు.

# ఏసీబీ వలలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్! ?

పశ్చిమ గోదావరి : ఫిబ్రవరి 24,

అవినీతి తిమింగలాలపై ఏసీబీ అధికారులు మరోసారి విరుచుకుపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో భారీగా లంచం తీసుకుంటూ అటవీ శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు.?భీమవరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సురేష్, ఒక పని నిమిత్తం బాధితుడి నుంచి 4 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలోని బృందం పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించింది.

?రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ :

సురేష్ తన కార్యాలయంలో బాధితుడి నుంచి నగదు తీసుకుంటుండగా అధికారులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు.?నగదు స్వాధీనం: నిందితుడి వద్ద నుంచి రూ. 4 లక్షల లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.? తనిఖీలు : ప్రస్తుతం సురేష్ కార్యాలయం మరియు నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.?"అవినీతికి పాల్పడితే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు" అని ఏసీబీ అధికారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రేవంత్ సవాల్ కు సై అన్న హరీష్ రావు

హైదరాబాద్ ఫిబ్రవరి 24, (

అసెంబ్లీలో గోదావరి జలాల మీద చర్చిద్దామన్న రేవంత్ రెడ్డి సవాల్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు స్వీకరించారు. అయితే , మైక్ కట్ చేయొద్దు కెమెరా తిప్పొద్దు అదే మా షరతు. నువ్వు చంద్రబాబుకు ఎట్లా దాసోహం అయ్యావో, మేడిగడ్డను, సమ్మక్క బ్యారేజీని, దేవాదులను పండబెట్టి ఆంధ్రాకి నీళ్లు ఎలా వదులుతున్నావో, నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ మీద నీ చీకటి ఒప్పందాలు అన్ని అసెంబ్లీలో బయట పెట్టడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ మీద పెట్టిన శ్రద్ధ 10 శాతం హెల్త్ సిటీ మీద పెడితే బాగుండేది. కేసీఆర్ శ్రద్ధ హెల్త్ సిటీ మీద పెడితే.. రేవంత్ రెడ్డి శ్రద్ధ ఫ్యూచర్ సిటీ మీద పెట్టాడు. కేసీఆర్ పేదల కోసం హెల్త్ సిటీ నిర్మిస్తే.. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం, కాంట్రాక్టర్ల కోసం ఫ్యూచర్ సిటీ మీద శ్రద్ధ చూపిస్తున్నాడని అన్నారు.

# ఉద్దేశపూర్వకంగా నన్ను ఇరికించారు ఐపీఎస్ సునీల్ నాయక్

విజయవాడ ఫిబ్రవరి 24, (

రఘురామకృష్ణంరాజు కేసులో నిందితుడుగా వున్న ఐపిఎస్ అధికారి సునీల్ నాయక్ ఎక్స్ లో సంచలన పోస్ట్ చేసారు. నేను ఎస్టీగా పుట్టడమే నేరమా? ఉన్నత ఉద్యోగాల్లో చిన్నకులాలవారు ఉంటే జీర్ణించుకోలేరా? రఘురామ కేసులో ఉద్దేశపూర్వకంగా నన్ను ఇరికించారని ఆరోపించారు. 2021లో జరిగిన ఘటన ఇది.. 2024లో ఎఫ్ఐఆర్ లో నా పేరు లేదు. నా పాత్ర లేకున్నా నన్ను నిందితుడిగా కేసులో చేర్చారు. ఫిర్యాదుదారుడు నాకు కాల్ చేశాడు. మాజీ సీఎం జగన్ మీద, పీవీ సునీల్ కుమార్ మీద చెప్పాలనీ..లేకుంటే కేసులో నేరస్తుడివి అవుతావని బెదిరించాడు. రఘురామ కాలేటా బయటకు తీస్తే..ఈ కేసులో ఎంతమందిని ప్రభావితం చేశారో తెలుస్తుంది. సరైన సమయంలో ఆధారాలు బయటపెడతా నని పేర్కొన్నారు.

# నర్సింహారెడ్డి కాలేజీలో జాతీయ వైజ్ఞానిక ప్రదర్శన

మేడ్చల్.... ఫిబ్రవరి 24,

విద్యార్థులకు చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని జె.ఎన్. టి.యూ.హెచ్ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం మేడ్చల్ జిల్లా మైసమ్మగూడ లోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇగ్నైట్ 2కే26 పేరుతో జాతీయ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పలు ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభతో తయారు చేసిన ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రతినిధులు ప్రదర్శనలను తిలకించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు వైపు దృష్టి సరించినప్పుడే నైపుణ్యం బయట పడుతుందన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రదర్శించి ప్రత్యేకత కలిగి ఉంటే వాటికి పేటెంట్ హక్కులను పొంది అభివృద్ధి వైపు అడుగులు వేయవొచ్చని సూచించారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్, రిమాండ్

హైదరాబాద్ . ఫిబ్రవరి 24,

నగరంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను మలక్పేట్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల సమాచారం మేరకు, పట్టుబడిన ఇద్దరు దొంగలు వివిధ ప్రాంతాల్లో బైక్లను అపహరించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడైంది. వారి వద్ద నుండి సుమారు రెండున్నర లక్షల రూపాయల విలువైన 12 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# సర్కార్ చేతికి మెట్రో..

# మెట్రోకు రూ.13 వేల కోట్ల రుణాలను ట్రాన్స్‌ఫర్

హైదరాబాద్, ఫిబ్రవరి 24, (

తాజాగా జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో హైదరాబాద్ మెట్రో స్వాధీనంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. ఇక ఈ స్వాధీన ప్రక్రియను



పర్యవేక్షించేందుకు మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. రూ.2 వేల కోట్లను ఎల్ అండ్ టీకి చెల్లించడంతోపాటు.. మరో రూ.13 వేల కోట్ల రుణాలను ట్రాన్స్‌ఫర్ చేసుకునేందుకు ఇప్పటికే సూత్రప్రాయంగా అవగాహన చేసుకున్నాయి.ఇప్పటివరకు ఎల్ అండ్ టీ కంపెనీ నిర్వహిస్తున్న హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో స్వాధీనంపై ఇప్పటికే తెలంగాణ సర్కార్ ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ మెట్రోను ఎలా స్వాధీనం చేసుకోవాలి అనే ప్రక్రియను పర్యవేక్షించేందుకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావులు సభ్యులుగా ఉండనున్నారు. అయితే మెట్రో స్వాధీనానికి సంబంధించి గత ఏడాదిలోనే ఎల్ అండ్ టీ కంపెనీతో తెలంగాణ ప్రభుత్వానికి సూత్రప్రాయంగా ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే.గత ఒప్పందంలో భాగంగా హైదరాబాద్ మెట్రోను స్వాధీనం చేసుకునేందుకు మొత్తంగా రూ.15 వేల కోట్లుగా అంచనా వేసింది. ఇందులో భాగంగానే మెట్రోకు ఉన్న రూ.13 వేల కోట్ల రుణాలను ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం బదలాయించుకోనుంది. అదే సమయంలో మరో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఒకేసారి ఆ సంస్థకు చెల్లించేలా ప్రభుత్వం, ఎల్ అండ్ టీ కంపెనీ అవగాహనకు వచ్చాయి. ఈ అవగాహన ఒప్పందం తర్వాతే మెట్రో స్వాధీన ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ మెట్రోకు ఉన్న ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ సిస్టమ్స్ వంటి టెక్నికల్ అంశాలపై డీఎంఆర్‌సీ లెక్కలు వేసి ప్రాథమిక నివేదికలు ఇచ్చాయిఇక హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు అనుమతి కావాలంటే మొదటి దశ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కండిషన్ పెట్టింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ మరింత వేగంగా జరగనుంది.మరోవైపు.. ఇక హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణలో మరో 86.1 కిలోమీటర్ల మేర కొత్త లైన్ నిర్మించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే డీపీఆర్ రెడీ చేయగా.. దాదాపు రూ.19,579 కోట్లు అవసరం అవుతాయని ప్రాథమిక అంచనా వేసి.. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 విస్తరణ డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. అనంతరం రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ క్రమంలోనే జూన్ నెల వరకు మెట్రోను స్వాధీనం చేసుకునే ప్రక్రియను పూర్తి చేయాలనే నిర్ణయం తీసుకుంది

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో హైదరాబాద్ మెట్రో భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఎల్ అండ్ సంస్థ ఆధ్వర్యంలో ఉన్న మెట్రో ఫేజ్-1 నిర్వహణను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియను ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా, అంటే మార్చి 31, 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు ఐడీబీఐ అందించిన ఆర్థిక నివేదికలు, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఇచ్చిన సాంకేతిక నివేదికలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మెట్రో ప్రాజెక్టును ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలనే నిర్ణయం వెనుక బలమైన కారణాలు ఉన్నాయి. ఎల్ అండ్ టీ సంస్థ ఎదుర్కొంటున్న ఆర్థిక భారంతో పాటు, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు పొందడంలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేందుకు ఈ అడుగు పడింది. మెట్రో ఫేజ్-1 ప్రైవేటు సంస్థ చేతుల్లో ఉండటం వల్ల, ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపట్టే రెండో దశ విస్తరణకు కేంద్రం నిధులు కేటాయించడంలో జాప్యం చేస్తోంది. ఈ అడ్డంకిని తొలగించడంతో పాటు, భవిష్యత్తులో మెట్రోను లాభదాయకంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది.ఈ స్వాధీన ప్రక్రియలో భాగంగా ఎల్ అండ్ టీ సంస్థకు సంబంధించి సుమారు రూ.13,000 కోట్ల రుణాలను ప్రభుత్వం స్వీకరించనుంది. అలాగే ఆ సంస్థ పెట్టిన పెట్టుబడికి ప్రతిఫలంగా సుమారు రూ.2,000 కోట్లను వన్-టైమ్ సెటిల్‌మెంట్ కింద చెల్లించేందుకు ఒప్పందం కుదిరింది. దీనివల్ల హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ పూర్తి ప్రభుత్వ రంగ సంస్థగా మారి, విదేశీ ఆర్థిక సంస్థల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు పొందేందుకు మార్గం సుగమం అవుతుంది. కేవలం రవాణా వ్యవస్థగానే కాకుండా, మెట్రో ఆస్తుల వినియోగం ద్వారా ఆదాయం పెంచుకునేలా కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.మెట్రో నిర్ణయంతో పాటు, కేబినెట్ మరికొన్ని కీలక అభివృద్ధి పనులకు పచ్చజెండా ఊపింది. ముఖ్యంగా మూసి నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులకు అందజేసే నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీలపై సుదీర్ఘంగా చర్చించారు.

# 'విజయవాడ అభివృద్ధే మా లక్ష్యం"

# ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం

విజయవాడ ఫిబ్రవరి 24,

విజయవాడ : నగర అభివృద్ధే లక్ష్యంగా... విజయవాడ నగరాన్ని భవిష్యత్‌లో ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇందుకోసం స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, డ్రింకింగ్ వాటర్ పనులతో పాటు నగర సుందరీకరణ కి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) తయారైందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. గ్రేటర్ విజయవాడ కాకముందే నగరంలోని సమస్యలను ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, సుజనా చౌదరిలతో కలిసి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నగరాభివృద్ధిపై కమిషనర్ ధ్యానచంద్ర ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, కార్పొరేటర్ చంటి తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ రానున్న వర్షాకాలం దృష్ట్యా, నగరంలో వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు విజయవాడ నగర పాలక సంస్థ వారు తయారుచేసిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) సమీక్షించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం పంట కాలువ డ్రైన్ 2.5 మీటర్లు ఉండగా ప్రస్తుత డిపిఆర్ ప్రకారం 8 మీటర్లకు వెడల్పు పెంచడం వల్ల వర్షపు నీరు నగరంలో నిలవ ఉండకుండా ప్రవహించేటట్టు చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలో ఇంకాను వర్షపు నీటి డ్రైన్ ల నిర్మాణం ఎక్కడైతే అసంపూర్తిగా ఉన్నాయో వాటిని పూర్తి చేసేటట్టుగా, ముఖ్యంగా కొండ ప్రాంతాలలో వర్షపునీటి నిలువల సమస్య లేకుండా ఈ డ్రైన్లు నిర్మించే విధంగా డిపిఆర్ తయారు చేశామని అన్నారు. అమరావతి ప్రాంతానికి అనుబంధంగా ఉన్న విజయవాడ నగర అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గత సంవత్సరం నుంచే స్ట్రాంమ్ వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సరఫరాకు సంబంధించి డీపీఆర్ (ఆఖఫీ) సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిపారు. గత పాలక



మండలి డిపిఆర్ సిద్దం చేయటానికి కూడా సుముఖత వ్యక్తం చేయకపోవటంతో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో డీపీఆర్ పూర్తి చేయించినట్లు తెలిపారు. గతంలో ఎల్ అండ్ టీ సంస్థ చేపట్టిన డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రాంమ్ వాటర్ పనుల్లో ఉన్న లోపాలను గుర్తించామని, వాటిని సరిదిద్దుతూ ఎక్కడా సమస్యలు లేకుండా సమగ్ర డీపీఆర్ రూపొందిస్తున్నామని వివరించారు. నగరంలో నేషనల్ హైవేలో, పలు ప్రాంతాల్లో రాబోయే ఆర్.ఓ.బీలు (ఖీ౦ః లు), ఆర్.యూ.బీలు (ఖీజఃలు) నిర్మాణానికి సంబంధించిన పనుల్లో రైల్వే, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి , మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది సమన్వయం చేసుకునే దిశగా ప్రత్యేకంగా సమావేశం నిర్వహించే అంశంపై చర్చించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు నగరంలోని మూడు ప్రధాన కాలువలను అందంగా తీర్చిదిద్దే ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువల్లో కలిసే ప్రాంతాల్లో మినీ ఎస్‌టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.రాబోయే గ్రేటర్ విజయవాడను దృష్టిలో ఉంచుకుని నగరంలో చిన్నచిన్న సమస్యల పరిష్కారం నుంచి భారీ మౌలిక సదుపాయాల వరకు అన్ని అంశాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, సుజనా చౌదరి లతో కలిసి కృషి చేస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యేలతో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి పూర్తి ప్రణాళికను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి చేయిస్తామని తెలిపారు

# గూడూరు లో టిప్పర్ ఢీ కొని వ్యక్తి మృతి,

సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయం లో గూడూరు పట్టణం సాధుపేట సెంటర్ నుండి నారాయణ కాలేజీ మీదుగా మినీ బైపాస్ కు పోవు దారిలో రోడ్డు పై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని టిప్పర్ లారీ ఢీకొట్టగా ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు అని మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని మృతుడు ధరించిన బట్టలు,ఆనవాళ్ళ ను బట్టి వివరాలు తెలిసినవారు గూడూరు 1 బినీలిని పోలీస్ స్టేషన్ కి సమాచారం తెలుపగలరనీ ఎస్పై మనోజ్ కుమార్ కోరారు...

# ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ?

ఒంగోలు ఫిబ్రవరి 24, (

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలనే లక్ష్యంతో ప్రకాశం, మార్కాపురం జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించారు. విద్యార్థులు భయం లేకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అనువుగా అన్ని భద్రతా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద అనవసర గుంపులు ఏర్పడకుండా, ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

అదేవిధంగా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమలు చేయడంతో పాటు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ప్రజలు పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీస్ శాఖకు సహకరించాలని, విద్యార్థులు తమ పరీక్షలపై పూర్తి దృష్టి పెట్టాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. పరీక్షలు పూర్తయ్యే వరకు బందోబస్తు కొనసాగుతుందని తెలిపారు.

==========================

# రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల రిలే దీక్షలు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ఈ నెల 23 నుంచి 27 వరకూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ నియమ నిబంధనలు రూపొందించాలని, పెండింగ్లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. డిమాండ్లను నెరవేర్చని పక్షంలో మార్చి 2న విజయవాడ ధర్నాచౌక్ లో మహాధర్నా నిర్వహించనున్నారు.

# తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు:

హైదరాబాద్ ఫిబ్రవరి 24,

మార్చి 16 నుంచి 30 వరకు జరగనున్న సమావేశాలుమార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం.మార్చి 20న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయం..తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 16 నుంచి 30వ వరకు సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. సమావేశాల తొలిరోజైన మార్చి 16న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రసంగిస్తారు. అనంతరం మార్చి 17, 18 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుపుతారు. మార్చి 20వ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు.

# రాష్ట్ర ప్రత్యేక బహుమతి సాధించిన యస్టి జోసెఫ్ స్కూల్ విద్యార్థి నేసే రుత్విక్

పత్తికొండ/తుగ్గలి: ఫిబ్రవరి 24,

నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని యస్టి జోసెఫ్ స్కూల్ విద్యార్థి నేసే రుత్విక్ అబాకస్ మరియు వేదిక్ ఓలంపియాడ్ 2026 రాష్ట్ర స్థాయి ప్రత్యేక బహుమతి సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు జస్టి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఈనెల 22వ తేది ఆదివారం కడప నగరం బాలాజీ నగర్ లోని శ్రీహరి డిగ్రీ కళాశాలలొ రైజింగ్ నాలెడ్జ్ సంస్థ రాష్ట్ర అధికారులు అబాకస్ మరియు వేదిక్ ఓలంపియాడ్ 2026 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలు నిర్వహించారన్నారు.ఈ పోటీ పరీక్షలలో రెండో తరగతి విద్యార్థి నేసే రుత్విక్ రాష్ట్ర స్థాయి ప్రత్యేక బహుమతి సాధించినట్లు ఆమె తెలిపారు.రైజింగ్ నాలెడ్జ్ సంస్థ రాష్ట్ర అధికారులు పంపి

# ఎకో-సెన్సిటివ్ జోన్‌ల నియమ నిబంధనలను తూచా పాటించాలి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, ఫిబ్రవరి 24(భారత శక్తి) : అటవీ వన్యప్రాణుల ఆ పరిరక్షణ చర్యల్లో భాగంగా ప్రతి రక్షిత అడవి, జాతీయ పార్కు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రం చుట్టూ 1 కి.మీ జ్యూ ఏర్పాటు చేయాలనే నియమాన్ని ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.




మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లాలో శ్రీ రాజీవ్ గాంధీ నేషనల్ పార్క్(ప్రొద్దుటూరు), శ్రీ లంక మల్లేశ్వర వైల్డ్‌లైఫ్ శాంక్చురీ(బద్వేలు) జోనల్ మాస్టర్ ప్లాన్ తయారీలో భాగంగా తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ అటవీ పరిరక్షణలో కీలకమైన ఎకో-సెన్సిటివ్ జోన్ (జ్యూ) పరిధిలో పాటించవలసిన నిబంధనలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా అటవీశాఖ అధికారి వినీత్ కుమార్ తోకలిసి స్టేక్‌హోల్డర్స్ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ప్రధానంగా రెండు ఎకో-సెన్సిటివ్ జోన్‌లకు సంబంధించిన నియంత్రణలో భాగంగా కచ్చితంగా పాటించవలసిన నిబంధనల గురించి చర్చించారు. ఎకో-సెన్సిటివ్ జోన్‌ల (జ్యూ) పరిరక్షణకు కేంద్రం చర్యల్లో భాగంగా తరిగిపోతున్న అటవీ విస్తీర్ణం పునరుద్ధరించడం, ఉన్న అటవీ సంపదను సంరక్షించడం చర్యలను.చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2022లో సుప్రీం కోర్టు తమిళనాడులోని నీలగిరి అడవుల భూములను రక్షించేందుకు చేపట్టిన ౹ూ×ూ వివరాలను విన్న సుప్రీంకోర్టు ఆ నియమాలను దేశవ్యాప్తంగా జ్యూ లకు విస్తరించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన ఎకో జోన్ ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలపగా.. పులుల అభయారణ్యాన్ని విస్తరిస్తూ ఎకో సెన్సిటివ్ జోన్ గా ఏపీ ప్రతిపాదించింది. అందులో భాగంగా నాగార్జున సాగర్, శ్రీశైలం రిజర్వ్ ప్రాంతాలకు ఎకో-సెన్సిటివ్ జోన్‌ల పరిరక్షణకు సుప్రీం కోర్టు కూడా ఆదేశాలు జారీ చేస్తూ ఆ జీవో ప్రకారం.. అన్ని రాష్ట్రాలు ప్రతి రక్షిత అడవి, జాతీయ పార్కు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రం చుట్టూ 1 కి.మీ జ్యూ ఏర్పాటు చేయాలని నిర్దేశించిందన్నారు.

Eco-sensitive Zone (ESZ) లు ప్రొటెక్టెడ్ ఏరియాస్ (ూాం)కు 'షాక్ అబ్జార్బర్స్'గా పనిచేస్తూ పర్యావరణ వ్యవస్థలపై ప్రతికూల ప్రభావాన్ని తగ్గిస్తాయన్నారు. జ్యూలలో చేపట్టే నియంత్రణ చర్యలు పర్యావరణ సమగ్రతను కాపాడుతాయన్నారు. జ్యూలను ఎన్విరాన్‌మెంట్ (ప్రొటెక్షన్) యాక్ట్ 1986 కింద ప్రకటిస్తారన్నారు. అంతేకాకుండా ఈ జ్యూలు రక్షిత ప్రాంతాల్లో పట్టణీకరణ, అభివృద్ధి కార్యకలాపాల ప్రభావాన్ని తగ్గిస్తాయని, అధిక రక్షణ ప్రాంతాల నుండి తక్కువ రక్షణ ప్రాంతాలకు ట్రాన్సిషన్ జోన్‌లుగా పనిచేస్తాయని, అంతరించే జాతుల సంరక్షణకు సహాయపడతాయన్నారు. అడవుల నాశనాన్ని తగ్గించి మానవ-జంతు సంఘర్షణను తగ్గిస్తాయని వివరించారు.

అయితే జ్యూల విషయాల్లో అభివృద్ధి కార్యకలాపాలయిన రోడ్లు/నేషనల్ హైవేస్ వల్ల కొన్ని సవాళ్లు, ప్రతికూల పరిస్థితులు కూడా ఎదురవుతాయన్నారు. పరిపాలన మరియు కొత్త చట్టాలు, పర్యాటకం, కాలుష్యం (గాలి, నీరు), ఘన మరియు ద్రవ వ్యర్థాలు (ప్లాస్టిక్), అతిక్రమణలు ఒ ఆవాస క్షీణత, విదేశీ జాతుల ప్రవేశం, వాతావరణ మార్పులు, ప్రకృతి మనావిక విపత్తులు (అడవి మంటలు) విషయాల్లో ఆయా పరిధిలోని పట్టణ ప్రాంత పాలక యంత్రాంగం అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అడుగు ముందుకేయాలన్నారు.

ఈ సందర్భంగా డీఎఫ్ ఓ మాట్లాడుతూ ఎకో-సెన్సిటివ్ జోన్స్ (జ్యూ) ఏర్పాటులో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం జాతీయ పార్కులు మరియు వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల చుట్టూ బఫర్ జోన్లు ఏర్పాటుకు నోటిఫై చేసి పలు రకాల నిర్మాణాలు, గనుల తవ్వకం వంటి కార్యకలాపాలు నియంత్రించబడతాయి.

2011 మార్గదర్శకాల ప్రకారం జ్యూలలో వ్యవసాయం వంటి పర్మిటెడ్, గనుల తవ్వకం వంటి ప్రొహిబిటెడ్, హోటళ్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ వంటి నియంత్రించబడిన మూడు రకాల కార్యకలాపాలను నియంత్రించడం జరుగుతుంది.

సుప్రీం కోర్టు నిర్ణయాల మేరకు జూన్ 3, 2022 ప్రకారము అన్ని పరిరక్షిత ప్రాంతాల చుట్టూ కనీసం 1 కి.మీ జ్యూ ఉండాలని నిర్దేశించింది. ఏప్రిల్ 26, 2023 ప్రకారం కేంద్రం ప్రకటించిన 659 జ్యూలకు మినహాయింపు ఇచ్చిందని అయితే 1 కి.మీ వరకు గనుల తవ్వకం నిషేధం కొనసాగుతుందన్నారు.

ఫారెస్ట్ కవర్ సిరీనారియో - ఇండియా మేరకు భారతదేశంలో 1927లో ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్ అమలులోకి వచ్చిందని, 1988 జాతీయ అటవీ విధానం 33% అటవీ కవర్ లక్ష్యాన్ని 2030కు నిర్దేశించిందన్నారు. 2023లో అటవీ మరియు వృక్ష కవర్ 21.76% గా పాటించాల్సి ఉందన్నారు.

పరిరక్షిత ప్రాంతాలు ప్రకారం జాతీయ పార్కులు: 106 (1.35%), వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు: 573 (3.76%), ఇలా ఫారెస్ట్ కవర్, ట్రీ కవర్, స్క్రబ్, నాన్-ఫారెస్ట్ వంటి పలురకాల అటవీ ప్రాంతాలను కవర్ చేయాల్సి ఉందన్నారు.

అయితే ముఖ్యంగా జ్యూ నోటిఫికేషన్ ప్రకారం, ఎకో-సెన్సిటివ్ జోన్‌లో స్థానిక సమాజం యొక్క వృత్తి, వ్యవసాయం, ఇల్లు నిర్మాణం వంటి కార్యకలాపాలకు ఎలాంటి నిషేధం లేదని తెలియజేస్తూ రాజీవ్ గాంధీ నేషనల్ పార్క్ (=+చీూ), లంక మల్లేశ్వర వన్యప్రాణి అభయారణ్యం (లావీఔూ) జ్యూ పరిరక్షణకు సంబంధించిన నియంత్రణ నిబంధనల వివరాల కోసం అన్ని భగస్వామ్య శాఖల అధికారులు, ప్రతినిధులు ఈ లింక్‌ను వీక్షించవచ్చున్నారు.

అదనంగా, ఈ జ్యూల నిర్వహణ ప్రణాళిక (శీఅవ మీఱఅ-ఖస్త్రవఎవత్ాశ్రీఖఅ -్గవీ) పురోగతి మరియు స్పష్టతల కోసం అన్ని వినియోగదారులకు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ గ్రూప్‌లో స్టేక్‌హోల్డర్లు్గవీకు సంబంధించిన వివరాలను చర్చించుకోవచ్చున్నారు.

ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారులు, అన్ని భాగస్వామ్య శాఖల అధికారులు, పర్యావరణ నిపుణులు, మరియు ప్రాంతీయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆల్ ఫోర్స్ హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (భారత శక్తి) ఘనంగా ఆల్ ఫోర్స్ హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

ముందుగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పాఠశాల విద్య అనంతరం ఉన్నత విద్యాభ్యానం కోసం కొత్త ప్రయాణం ప్రారంభమవుతోందని తెలిపారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, విజయం సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.

అలాగే చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. జీవితంలో పట్టుదల, కృషి, సమయపాలన ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.




కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించి, తమ అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి భవిష్యత్తు జ్వలంగా ఉండాలని ఆశీర్వదించారు.

# గోవర్ధనగిరిదారిగా స్వామి వారు -వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



భారత శక్తి, యాదాద్రి భువనగిరి ప్రతినిధి (ఫిబ్రవరి 24): రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నులపండుగగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజైన సోమవారం స్వామి వారు గోవర్ధనగిరిదారిగా భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా స్వామి వారిని గోవర్ధనగిరిదారిగా అలంకరించి ఆలయ మాఢవీధులలో ఊరేగించారు. అనంతరం ఆలయ తూర్పు ముఖద్వారం వద్ద స్వామి వారిని అధిష్టింపజేసి స్వామి వారి యొక్క అవతార విశిష్టత గురించి ప్రధానార్చకులు భక్తులకు వివరించారు. అదేవిధంగా సాయంత్రం నిత్యారాధనల అనంతరం స్వామి వారిని సింహవాహన శేవలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఆలయ ఈవో ఐఎఎస్ జె.భవానీ శంకర్, ఆలయ చైర్మన్ బి.నరసింహమూర్తి, జిల్లా కలెక్టర్ ఎమ్.హనుమంతరావు, డిఈవో భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, అర్చకులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు ఎదుర్కోలు మహోత్సవం

స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు నేడు ఉదయం జగన్మోహిని అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సాయంత్రం అశ్వవాహన శేవ అనంతరం స్వామి అమ్మవార్లకు ఎదుర్కోలు మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

# గోదావరి పుష్కరాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి :దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

ములుగు జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24 (భారత శక్తి) : గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు.

హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో నివేదికలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాటు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు నిర్వహించడానికి చేయవలసిన ఏర్పాట్లను, సంబంధించిన అంశాలపై నివేదిక




సమర్పించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం నాలుగు పుష్కర ఘాట్లలను మంగపేట, ముళ్ళ కట్ట, రామన్నగూడెం, అంకన్నగూడెం పుష్కర ఘాట్ లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని,ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు త్రాగునీరు మరుగుదొడ్లు పార్కింగ్ విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇక నుంచి నో హెల్మెట్ నో పెట్రోల - పాలిటెక్నిక్ కాలేజిలో విద్యార్థులకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ సిఐ




భారతశక్తి, యాదాద్రి భువనగిరి ప్రతినిధి (ఫిబ్రవరి 24): అరైవ్ ఒ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎలగొండ కృష్ణ మాట్లాడుతూ బైక్ రైడర్లు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్స్ ఎందుకు ధరించాలి, ఎటువంటి హెల్మెట్స్ ధరించాలి, ప్రమాద సమయంలో హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదాల నుండి ఎలా ప్రాణాలు కాపాడుకోవాలో వివరించారు. అదేవిధంగా హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు వాటి పర్యవసానాలు, ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యానికి అయ్యే ఖర్చుల గురించి తెలియజేయడం జరిగింది. ప్రతి వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా ఇక నుండి పెట్రోల్ బంకులలో పెట్రోల్ పోయకూడదని యాదాద్రి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 27, 28 న జిల్లా స్థాయి క్రీడా పోటీలు




భారతశక్తి, యాదాద్రి భువనగిరి ప్రతినిధి (ఫిబ్రవరి 24): మేరా యువ భారత్ (కేంద్ర యువజన మరియు క్రీడా మంత్రిత్వ శాఖ-గాడ్ ఆఫ్ ఇండియా) యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుండి 28 వ తేదీ వరకు యాదగిరిగుట్ట మండలం సైదాపురం ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు పులెపాక అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా కబడ్డీ (పురుషులు), టగ్ ఆఫ్ వార్ (స్త్రీలు, పురుషులు), బ్యాడ్మింటన్ (స్త్రీలు, పురుషులు), రన్నింగ్ (స్త్రీలు, పురుషులు) పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీలో పాల్గొని గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా ప్రతిభ గల క్రీడాకారులని ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు పులేపాక అంబేద్కర్ (8186088569), అచ్చిన సురేందర్ (9000747305), భూషపాక వినోద్ కుమార్ (8121418180) లను సంప్రదించాలని సూచించారు.

# నైపుణ్య నిధిగా "స్టార్ట్ అప్ కడప" అభివృద్ధి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, ఫిబ్రవరి 24(భారత శక్తి) : జిల్లా యువతకు నైపుణ్య నిధిగా రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్రా ష్ట్రానికే స్ఫూర్తిగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో పి4 విధానం ద్వారా జిల్లాలో ఇన్నోవేటీవ్ గా నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణ పనుల పురోగతిపై జేసీ డా. నిధి మీనా తోకలిసి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ గా ఎదగాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి జిల్లా యంత్రాంగం చేసిన సూపకల్పన ప్రతి యువతకు ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి స్టార్ట్ ఆప్ కడప కార్యక్రమాన్ని ఆకాంక్ష జిల్లా కడపలో ప్రప్రథమంగా ఏర్పాటు చేస్తున్నామని చెప్పడానికి గర్వపడుతున్నాం అన్నారు. జిల్లాలో రూపుదిద్దుకుంటున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక పాత్ర పోషించనుందన్నారు.

స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదని ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక అన్నారు. ఆవిష్కరణ, ఆధునికత, అభివృద్ధికి దిక్సూచిగా నిలవనుందన్నారు.

కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి విజ్ఞాన, ఉద్యోగ, ఉపాధి వనరుగా ఉపయోగపడనుందన్నారు. కడప జిల్లా ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరిచే దిశగా "స్టార్ట్ అప్ కడప" పని చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఆయన నిర్మాణ ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను బిల్డింగ్ నమూనా మ్యాపు ద్వారా వివిధ విభాగాల నిర్వహణకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఏడిపి ప్రొఫెషనల్స్, అధికారులు, "స్టార్ట్ అప్ కడప" గురించి పలువురు వారి అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ తో పంచుకున్నారు.

"స్టార్ట్ అప్ కడప" నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన

దీనూా=ూూనూా ాూాఖు౧×

ూఖ్షుఎష్ట్రవవత్ం

౦బవ, ఖీవవె 24, 7:06హ్రూవీ (10 ష్ట్రశీబతీం ఖ్రస్త్రశీ)

"శీ ఎవ

పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24:

పిఎస్ హెచ్ఎం కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.

కడప, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24:




రాష్ట్ర ప్రభుత్వం అధునాతనంగా ప్రచురించిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన క్యాలెండర్లను జిల్లాలోని అన్ని శాఖలకు పంపిణీ చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారికి జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీ డా. నిధి మీనా, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడీ ం

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24(భారత శక్తి) నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ తరఫున విస్తృత స్థాయిలో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని మొత్తం 23 పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బీఎన్ఎస్ సెక్షన్163 (144 సెక్షన్ పాతది) అమలు చేయబడుతుందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధాన పత్రాల భద్రత కోసం ప్రత్యేక ఎస్కార్ట్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పరీక్షల ప్రారంభం నుండి ముగింపు వరకు నిరంతర పోలీసు పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, పరీక్షల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

# ఉట్నూర్ ఐటీడీఏ చైర్మన్ పదవిపై చర్చ -జల్కే పాండురంగ్‌కు మద్దతుగా కాంగ్రెస్ నేతల వినతి

ఆదిలాబాద్ జిల్లా, ఫిబ్రవరి 24 ( భారత శక్తి): ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ చైర్మన్ పదవి అంశం జిల్లాలో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన ఈ పదవిని ఆదివాసీ బిడ్డకే కేటాయించాలని డిమాండ్ బలపడుతోంది. ఈ నేపథ్యంలో బజార్ హత్నూర్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కే పాండురంగ్‌కు మద్దతుగా నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ వినతిపత్రాన్ని ఆడే గజేందర్ (బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్) స్వీకరించినట్లు సమాచారం. గిరిజనుల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకునే నాయకత్వం అవసరమని, ఆదివాసీ కుటుంబానికి చెందిన జల్కే పాండురంగ్ ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరని నాయకులు పేర్కొన్నారు. అటవీ హక్కులు, భూమి సమస్యలు, ఉపాధి, విద్య, ఆరోగ్య రంగాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సవాళ్లపై పాండురంగ్‌కు అవగాహన ఉందని తెలిపారు. పార్టీ కష్టకాలంలోనూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడని కొనియాడారు. ఐటీడీఏ చైర్మన్ పదవి కేవలం రాజకీయ నియామకం కాకుండా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే బాధ్యతగా పేర్కొన్నారు. ఆదివాసీ బిడ్డ చేతుల్లో ఈ బాధ్యత ఉంటే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని, గిరిజనుల విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, ఆదివాసీ కుల సంఘాల 9 తెగలకు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వం వహించిన అనుభవం జల్కే పాండురంగ్‌కు ఉందని తెలిపారు. గిరిజన హక్కుల సాధన, భూసమస్యల పరిష్కారం, విద్య--ఉపాధి అవకాశాల కోసం పోరాటం, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత కోసం కృషి చేసిన అనుభవం ఆయనకు ఉన్నదని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆడే గజేందర్ విషయాన్ని ఉన్నత నాయకత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# ఉపాధి హామీ పనులపై ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ: ఎంపీడీవో ఎం సాగర్ రెడ్డి.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (భారత శక్తి) నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని బెల్గాం తాండ గ్రామపంచాయతీని ఎంపీడీవో ఎం. సాగర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పనుల్లో నిమగ్నమైన కూలీలకు అవసరమైన తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని గ్రామ కార్యదర్శి ముజాహిద్‌కు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులు, పన్నుల వసూళ్ల వివరాలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో మొత్తం 726 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అందులో 230 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు పూర్తయ్యాయని, 437 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయని చెప్పారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. లబ్ధిదారులకు సంబంధించిన బిల్లులు ఇప్పటికే మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో గ్రామ కార్యదర్శులు వసూళ్లకు పాల్పడుతున్నారనే పుకార్లపై స్పందించిన ఆయన, మండలంలోని 42 గ్రామపంచాయతీలలో ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండలంలో ఇప్పటివరకు 80 శాతం ఇండ్ల పన్ను వసూలు చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోకుల్ వసంత్ జాదవ్, గ్రామ కార్యదర్శి ముజాహిద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 24:

పిఎస్ హెచ్ఎం కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జి నర్సింలు ఎన్నిక ప్రధాన కార్యదర్శిగా బసవయ్య కోశాధికారిగా సురేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాఘవులు రవి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు రాష్ట్ర పిఎస్ హెచ్ఎంఏ అధ్యక్ష కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం అసోసియేషన్ అభివృద్ధికి అన్ని విధాల అహర్నిశలు పనిచేస్తామన్నారు. తమను ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు అనుముల రవిచంద్ర మాజీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 24 (భారత శక్తి)

ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాలో మొత్తం రేపటి నుంచి, మార్చి 18 వరకు, 6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 13125 విద్యార్థులు, 23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు.

పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్నసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిఐఈఓ పరుశురాం, డిపివో శ్రీనివాస్, ఖజానా శాఖ అధికారి సరోజ, డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిఎం & హెచ్ ఓ, గా పదవి బాధ్యతలు చేపట్టిన రవీందర్ గౌడ్



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఫిబ్రవరి 24: కామారెడ్డి జిల్లా డిఎమ్ ఎ హెచ్ ఓ, గా రవీందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు.

# సినిమా

## ఐశ్వర్య అర్జున్ కి మిగిలింది చేదు అనుభవమే!



తెలుగు తెరకి వారసులుగా హీరోలు పరిచయం కావడం సాధారణమైన విషయమే. అయితే సీనియర్ హీరోల కూతుళ్లు హీరోయిన్స్ గా ఎంట్రీ ఇవ్వడమనేది ఈ మధ్యనే కాస్త ఊపందుకుంది. ఈ నేపథ్యంలోనే అర్జున్ కూతురు ఐశ్వర్య హీరోయిన్ గా టాలీవుడ్ లో అడుగుపెట్టింది. ఇక్కడ తన తొలి సినిమాగా 'సీతా పయనం' చేసింది. అర్జున్ ఈ సినిమాకి నిర్మాతగా .. దర్శకుడిగా వ్యవహరించడం విశేషం. అయితే ఈ సినిమా ఫలితం నిరాశపరిచిన విషయం తెలిసిందే. నిజానికి అర్జున్ కూతురు కోలీవుడ్ లో హీరోయిన్ గా అడుగుపెట్టి చాలాకాలమే అయింది. అప్పట్లోనే ఆమె తెలుగులో కూడా చేసి ఉండవలసింది. అయితే ఆమె టాలీవుడ్ వైపుకు రావడంలో చాలా ఆలస్యం చేసింది. నిజానికి ఈ సినిమా కోసం అర్జున్ టాలీవుడ్ లో చాలా వరకూ చుట్టబెట్టారు. ఎంతోమందిని కలుసుకున్నారు. ప్రమోషన్స్ వైపు నుంచి ఈ సినిమాను ఆడియన్స్ కి చేరువగా తీసుకుని వెళ్లడానికి చాలా ప్రయత్నాలు చేశారు. అయితే అవేవీ ఆశించిన ప్రయోజనాన్ని మాత్రం ఇవ్వలేకపోయాయి. ఈ సినిమా విషయంలో రెండు రకాల అభిప్రాయాలు వినిపించాయి. అర్జున్ తన కూతురు సినిమాను తాను డైరెక్ట్ చేయకుండగా ఉండవలసిందనీ, నిర్మాతగా ఆయనే ఉండటం మంచిదైందని చెప్పుకున్నారు. ఎందుకంటే ఆర్థికపరమైన విషయాల వైపు నుంచి ఆయనకి విమర్శలు లేకుండా పోయాయి. కథలో అనవసరమైన విషయాల సంఖ్య పెరగడం, హీరోయిన్ తో పాటు హీరో కూడా కనెక్ట్ కాకపోవడం మైనస్ అయింది. మొత్తానికి ఈ సినిమా ఐశ్వర్య అర్జున్ కి చేదు అనుభవాన్నే మిగిల్చిందని చెప్పాలి.

## 'ఆదిత్య 999 మ్యాక్స్'... క్రిష్ దర్శకత్వంలో బాలయ్య వారసుడి ఎంట్రీ?



టాలీవుడ్‌లో గత దశాబ్ద కాలంగా వినిపిస్తున్న అతిపెద్ద ప్రశ్న.. 'నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ ఎప్పుడు?'. ఆ నిరీక్షణకు తెరదించుతూ, నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ తన సినీ ప్రస్థానాన్ని ఒక సంచలన ప్రాజెక్టుతో ప్రారంభించబోతున్నాడనే వార్త ఫిల్మ్ నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. కేవలం ఒక మామూలు కమర్షియల్ సినిమాతో కాకుండా... లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు సృష్టించిన 'ఆదిత్య 369' మ్యాజిక్‌ను మళ్ళీ వెండితెరపై ఆవిష్కరిస్తూ, 'ఆదిత్య 999 మ్యాక్స్' అనే భారీ ఫ్రాంచైజీలోకి మోక్షజ్ఞ అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి దర్శకత్వ బాధ్యతలను క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి చేపట్టబోతున్నట్లు సమాచారం. గతంలో 'గౌతమీపుత్ర శాతకర్ణి' వంటి చారిత్రాత్మక చిత్రంతో బాలయ్యకు మైలురాయి లాంటి విజయాన్ని అందించిన క్రిష్, ఇప్పుడు మోక్షజ్ఞను ఎలా ప్రెజెంట్ చేస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. సైన్స్ ఫిక్షన్ కథాంశానికి మాస్ ఎలిమెంట్స్‌ను జోడించి, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందించేందుకు పక్కా ప్లాన్ సిద్ధమైనట్లు టాక్. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో సాగే ఈ కథలో విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉండబోతున్నాయని సమాచారం. భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. గతంలో బాలయ్య స్వయంగా ఈ కథపై ఆసక్తి చూపించినప్పటికీ, ఇప్పుడు తన వారసుడిని ఈ ప్రాజెక్టు ద్వారా లాంచ్ చేయడం బెటర్ అని ఆయన భావిస్తున్నట్టు సమాచారం. అయితే, ఈ సినిమా గురించి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సిన అవసరం ఉంది.

## రెండో ఇల్లు



మరాఠీ నేపథ్యం నుంచి వచ్చి పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన హీరోయిన్లలో మృణాల్ ఠాకూర్ ఒకరు. టెలివిజన్‌తో కెరీర్ ప్రారంభించిన ఆమె తన కష్టంతో వెండితెరపై ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ముఖ్యంగా తెలుగులో చేసిన సినిమాలతో మృణాల్‌కు టాలీవుడ్‌లో విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. సీతారామం మూవీలో సీతామహాలక్ష్మి పాత్రతో తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న సినిమాతో కూడా మంచి నటిగా మెప్పించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలుగు ప్రేక్షకులు చూపుతున్న ప్రేమ తనను ఆశ్చర్యానికి గురి చేస్తోందని చెప్పింది. టాలీవుడ్ ఇండస్ట్రీ కథలకు ఇచ్చే ప్రాధన్యం అద్భుతమని, ఇక్కడ పని చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. అందుకే టాలీ వుడ్ తనకు రెండో ఇల్లు లాంటిది అని పేర్కొంది.



## విరోష్ పెళ్లి విందులో జపనీస్ టచ్



**ఉదయ్‌పూర్:** ప్లేట్‌లో సుషి.. పక్కనే సాషిమి..తాజా పండ్లు, పూల మధ్య జపనీస్ ఫైన్ డైనింగ్.! నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల ప్రీ-వెడ్డింగ్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా జపనీస్ వంటకాల మెనూ నిలిచింది. అతిథుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఫైన్ డైనింగ్ మెనూను రష్మిక సోషల్ మీడియాలో షేర్ చేసింది. సమాచారం ప్రకారం, మెనూలో సుషి, సాషిమి, టెంపురా వంటి సంప్రదాయ జపనీస్ వంటకాలు ఉన్నాయి. పింక్ లిల్లీస్, హైడ్రేంజియా పూలతో పాటు ఆపిల్స్, ద్రాక్ష వంటి తాజా పండ్లతో టేబుల్ అలంకరణ చేశారు. బంగారు కాంతుల్లో ఈ డైనింగ్ సెటప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలు ఉదయ్‌పూర్ సమీపంలోని లగ్జరీ రిసార్ట్ ఐటీసీ మిమెంటోస్ లో జరుగుతున్నాయి. పూర్తిగా ప్రైవేట్‌గా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు సుమారు 100 మంది అతిథులు మాత్రమే హాజరవుతున్నారు. వివాహ వేడుకలు ఫిబ్రవరి 24 నుంచి ప్రారంభమై 26 వరకు కొనసాగను



న్నాయి. ఈ జంట పెళ్లిని అభిమానులు పెట్టిన 'విరోష్' పేరుతో గుర్తించనున్నారు. విజయ్ షేర్ చేసిన ఫొటోల్లో స్విమ్మింగ్ పూల్‌లో వాలీబాల్ ఆటలు. నీటిమీద తేలియాడే డ్రింక్ స్టేషన్.. బంగారు కాంతుల్లో మెరిసే డైనింగ్ టేబుల్స్.. పూలు, పండ్లతో అలంకరించిన లగ్జరీ డెకార్ ఉన్నాయి.



## అప్పుడు 4 వేలు.. ఇప్పుడు 25 కోట్లు!

సినిమా రంగంలో అసిస్టెంట్ డైరెక్టర్ గా కెరీర్ ను ప్రారంభించి నేచురల్ స్టార్ గా ఎదిగిన నటుడు నాని. ప్రస్తుతం వైవిధ్యమైన సినిమాలు చేస్తున్న నాని అసలు పేరు ఘంటా నవీన్ బాబు. సినిమాలపై ఇష్టంతో బాపు దగ్గర సహాయ దర్శకుడిగా 'రాధా గోపాలం' మూవీ కోసం పనిచేశాడు.కానీ తర్వాత కొన్నాళ్లు రేడియో జాకీగా పనిచేస్తున్న టైంలో దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి దృష్టిలో పడి 'అష్టాచెమ్మా'తో హీరో అయ్యాడు. తర్వాత ఒక్కో సినిమాతో ప్రేక్షకుల్లో తనదైన ముద్ర వేసుకున్నాడు. నేచురల్ స్టార్ అనిపించుకున్నాడు. ఇకపోతే నాని.. సినిమాల్లోకి వచ్చిన తర్వాత తొలి పారితోషికంగా రూ.4 వేలు అందుకున్నాడట.. కానీ ఇప్పుడు 25 కోట్లు తీసుకుంటున్నాడని తెలుస్తోంది. ఇవాళ నాని బర్త్ డే సందర్భంగా ఆయనకు పలువురు సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.

## ది కేరళ స్టోరీ-2'కు సెన్సార్ సెగ: 16 కోతలు.. సగానికి పైగా తగ్గిన ముద్దు సీన్లు!



బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా వస్తున్న రెండో భాగం విడుదలకు ముందే వివాదాల సుడిగుండంలో చిక్కుకుంది. చిత్రంలోని సున్నితమైన అంశాలు, హింసాత్మక దృశ్యాలపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్ సీ) ఉక్కుపాదం మోపింది. కేవలం డైలాగులకే పరిమితం కాకుండా, విజువల్స్ విషయంలోనూ బోర్డు అత్యంత కఠినంగా వ్యవహరించడం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రానికి సంబంధించి సెన్సార్ బోర్డు మొత్తం 16 మార్పులను సూచించింది. వీటిలో ప్రధానంగా అత్యాచారానికి సంబంధించిన ఒక సుదీర్ఘమైన దృశ్యాన్ని పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. సమాజంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, అటువంటి హింసాత్మక విజువల్స్‌కు తావులేదని బోర్డు స్పష్టం చేసింది. ఇక రొమాంటిక్ సీన్ల విషయానికి వస్తే.. ఒరిజినల్ వెర్షన్‌లో ఉన్న ముద్దు సీన్ల నిడివిని ఏకంగా 50 శాతానికి తగ్గించేశారు. శృంగారభరిత దృశ్యాల విషయంలో రాజీ పడకూడదని సెన్సార్ సభ్యులు నిర్ణయించారు. కేవలం దృశ్యాలే కాకుండా, చిత్రంలోని కొన్ని కీలక సంభాషణలు కూడా మార్పులకు గురయ్యాయి. సమాజంలోని కొన్ని వర్గాలను కించపరిచేలా ఉన్న పదాలను తొలగించి, వాటి స్థానంలో అర్థం మారకుండా ఉండే ప్రత్యామ్నాయ పదాలను చేర్చాలని మేకర్స్‌కు సెన్సార్ బోర్డు సూచించింది. దేశ సార్వభౌమాధికారం, మతపరమైన సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకూడదని సెన్సార్ బోర్డు గట్టిగా నొక్కి చెప్పింది. దీంతో చిత్ర యూనిట్ ఈ మార్పులన్నింటికీ అంగీకరించి 'U/A' సర్టిఫికెట్ పొందినట్లు సమాచారం. ఈ సినిమా తొలి భాగం కేరళలో జరిగిన మత మార్పిడుల నేపథ్యంలో వచ్చి దేశవ్యాప్తంగా చర్చలకు దారితీసింది. ఇప్పుడు రెండో భాగంలోనూ అటువంటి వివాదాస్పద అంశాలనే టచ్ చేసినట్లు సెన్సార్ కట్‌లను బట్టి అర్థమవుతోంది. అయితే, సెన్సార్ బోర్డు విధించిన ఈ ఆంక్షలు సినిమాను ఏ మేరకు దెబ్బతీస్తాయి? లేక ఈ వివాదాలే సినిమాకు మరింత పబ్లిసిటీ తెచ్చి పెడతాయా? అన్నది వేచి చూడాలి. ఏదేమైనా, సినిమా నిడివి తగ్గినా.. ప్రభావం మాత్రం తగ్గకూడదని దర్శకుడు సుదీప్తో సేన్ బృందం భావిస్తోంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy